## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| బ్రాహ్మణ పూజారి..... | పరవస్తు | 4 |
| నిత్యజీవజలము | నిత్యజీవజలము మాసపత్రిక సౌజన్యంతో | 6 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్, ఒంగోలు | 8 |
| మహాయజ్ఞము | రెవ.డా॥బి.శాంసన్, చెన్నై | |
| | రెవ.డా॥పి.జె.పంచరత్నం, నంద్యాల | 10 |
| అత్యంత ప్రియమైన అమ్మ | శ్రీమతి బి.విమలారెడ్డి, హైదరాబాద్ | 12 |
| మదర్ తెరీసా | శ్రీయదవల్లి ప్రసాదరావు, హైదరాబాద్ | 14 |
| విశ్వాసంలో ఓ మెట్టు | కొడవటికంటి | 16 |
| సాక్ష్యము | శ్రీమతి జయకుమారి పట్నాయక్, వైజాగ్ | 19 |
| పరిశుద్ధ గ్రంధం నిజమా? | శ్రీమతి బి. విమలారెడ్డి, హైదరాబాద్ | 21 |
| నేటి ప్రేమాయణం | డా॥పి.సతీష్‌కుమార్, హైదరాబాద్ | 24 |
| నవంబర్ నెల ప్రశ్న | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 25 |
| సాక్ష్యము | పాస్టర్ రెబ్బా ప్రసాదరావు, రేపల్లె | 26 |
| సువార్తలలోని యేసు కథ | కొడవటికంటి | 27 |
| ప్రయాణంలో మజిలీ | హన్నాకృప డెస్క్ | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |


# HANNA KRUPA

**Christian Devotional Monthly Magazine**


సంపుటి : 7 సంచిక : 6


THE INTERNATIONAL CHURCH OF INDIA 1958

**ప్రభువగు యెహోవాయే నాకు బలము**


**చిరునామా :**

**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్

**హన్నాకృప**

పోస్ట్‌బాక్స్ - 51, 54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట,

6వ లైను, ఒంగోలు- 1.


# హన్నాకృప

**ఆధ్యాత్మిక మాస పత్రిక**


Founder :

**Kodavatikanti Emmanuel Rajendra,** B.A.,B.L.,

Editor :

**Nathaniel R. Kodavatikanti,** B.Th.,M.A.,(M.Phil)

Cell : 9908822365

Hon. Editor :

**A.N.R. Zakkam**

D.G.M., SOMA Enterprises, Rajasthan

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

D.A.O.,G.H.M.C., Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Rajareddy Hospital Pulivendula

**Rev. Dr. K. Joseph**

Director, I.E.R.F. Ongole

**Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur



ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు

సెల్ : 9866716506

# నా కుటుంబము



కొన్ని నెలల క్రితం ఒకరోజు సూళ్ళూరుపేటలో సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి కిటికీ ప్రక్కన సీటులో కూర్చున్నాను. పైన బెర్తు మీద ఒక ముప్పైఐదు సంవత్సరాల ఆమె, పదిహేను సంవత్సరాలు, పది సంవత్సరాల అమ్మాయిలు కూర్చున్నారు. నాయుడుపేటలో పెద్దమ్మాయి క్రిందికి దిగి నా ఎదురు సీటులో కూర్చుంది. గూడూరులో ట్రైన్ దిగి మూడు బిస్కెట్ పాకెట్స్ కొనుక్కుని ఒకటి వాళ్ళమ్మకి, ఒకటి చెల్లెలుకి ఇచ్చి నా ఎదురుగా కూర్చుని బిస్కట్ పాకెట్ విప్పదీసి నాకు రెండు బిస్కెట్లు ఇవ్వబోయింది. తాను తినక ముందే నాకివ్వ బోయింది. తలెత్తి పైన కూర్చున్న వాళ్ళ అమ్మను చూశాను. ఆమె కూడా రెండు బిస్కెట్లు తీసి ఎదురుగా కూర్చున్న ఒక పిల్లవానికి ఇస్తుంది. నాకు ఆశ్చర్యం వేసింది. క్రింద కూర్చున్న కూతురు, పైన కూర్చున్న తల్లి ఒకే విధంగా వారు తినక ముందే ఇతరులకు పెడ్తున్న ఒకే కుటుంబంలోని తల్లీ, కూతురు ఒకేవిధంగా ప్రవర్తించటానికి కారణం జీన్సు కాదు. ఆ తల్లికి ఇతరులకు పెట్టేబుద్ధిని చూసి బిడ్డలు నేర్చుకున్నారు. నా ప్రయాణాలలో అనేక కుటుంబాలను చూస్తుంటాను. ఎక్కువగా వృద్ధాప్యములో వున్నవారు వాళ్ళ బిడ్డలు తమను ప్రేమగా చూడటంలేదని చెప్తుంటారు. కారణం? కుటుంబంలో తమ బిడ్డలకు ఇతరులకు ఇవ్వటం అనేది అలవాటు చెయ్యడం లేదు.

నలభై సంవత్సరాల నుండి నా స్నేహితుడైన ఒకాయన దగ్గరికి వెళ్ళాను. చాలా ఆస్తి సంపాదించాడు. ఒక క్రైస్తవ సంస్థకు పెద్ద. చాలా సంవత్సరాలుగా హన్నాకృప పత్రికను పొందుతున్నాడు. మేమిద్దరం మాట్లాడుకున్న తర్వాత నేను బయలుదేరుతుంటే బ్రదర్ పత్రిక చందా యం.ఓ. చేస్తాను అన్నాడు. ఆ విధంగా అన్నవారెవ్వరూ చందా కట్టరు. ఎంత కాలమైనా ఎన్ని పత్రికలైనా ఉచితంగా పొందటం వారి జన్మహక్కు అనుకుంటారు.

తర్వాత నెలలో మరో ఊర్లో ఆయన పెద్ద కుమారుని ఇంటికి వెళ్ళాను. నా కుటుంబ స్నేహితులే చిన్ననాటి నుండి ఎరిగిన వాడే. కొంచెంసేపు మాట్లాడినా తర్వాత వెళ్ళి వస్తాను అని లేచాను. అంకుల్ పత్రిక చందా యం.ఓ చేస్తాను అన్నాడు. ఒకే కుటుంబంలో నుండి వచ్చిన వారందరూ దేవుని దీవెనకు ఎంతదూరంలో జీవిస్తున్నారు?

విశాఖపట్టణంలో విజయానందం (ఈ మధ్యనే ప్రభువు సన్నిధికి చేరాడు) గారింట్లో ఒకరోజు వున్నాను. ఆయన ధనవంతుడు కాదు, విదేశీ సహాయం ఏమీలేదు. కాని నేను బయలుదేరుతుంటే రెండువందలు నా చేతిలో పెట్టాడు. నాకు తీసుకోడానికి మనసు ఒప్పలేదు. కాని వారికి దేవుడిచ్చే దీవెనను నేను ఎందుకు ఆపాలని తీసుకున్నాను. కాకినాడలో వారి పెద్ద కుమారుని ఇంట్లో ఒక రాత్రి బస చేశాను. ఉదయాన్నే నేను బయలుదేరుతుంటే రెండు వందలు నా చేతిలో పెట్టాడు. ఇక్కడ బీద గొప్ప తేడా లేదు. కుటుంబములో బిడ్డలు ఆ విధంగా పెంచబడ్డారు.

1955లో నా తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగాలు వదలి దేవుని సేవ చెయ్యనారంభించారు. అప్పుడు అమెరికాకు వెళ్ళటం, అమెరికా సహాయం పొందటం తెలియదు. ఎందు కంటే ప్రతి పట్టణంలోనూ అమెరికా మిషనరీలు కాపురాలు వున్నారు. ఉద్యోగాలు మాని సేవచేయటం వారికి ఇష్టంలేదు. దేవునికి అవమానం తెస్తున్నావు అనేవారు. వారే పగ అయ్యారు.

కాని ఎక్కడెక్కడి నుండో దశమభాగాలు, చందాలు, యం.ఓలు వచ్చేవి. 'వీరంతా ఎవరమ్మా?' అని మా అమ్మని అడిగితే 'మీ నాయన, నేను ఉద్యోగాలు చేసేటప్పుడు సువార్తికులకు ఇలానే దశమభాగాలు ఇస్తూ, చందా యం.ఓ. చేసేవారము. ఇప్పుడు మేము సేవకులమైన తర్వాత దేవుడు వాటిని వడ్డీతో కలిపి పంపిస్తున్నాడు' అని చెప్పింది.

ఔను, మన కుటుంబము కొరకు మనం దాచిపెట్టేది బ్యాంకుల్లో, వడ్డీ వ్యాపారస్తుల దగ్గర, చీట్లు కట్టి మోసపోయిన వారు నా చుట్టూ ఎందరో వున్నారు. నేను బ్యాంకులో డబ్బు దాచి పెట్టలేదు, చీట్లు కట్టలేదు. కాని నా బిడ్డలతో అంటుం టాను 'దేవుని దగ్గర నేను చాలా దాచి పెట్టాను' అని. అందులో అబద్ధం ఏమీ లేదు.

కుటుంబ భద్రత ప్రభువులో వుంది. ఆయనకు మన కుటుంబ బాధ్యత అప్పచెప్తే ఆయనకు మించిన నమ్మదగిన మిత్రుడు ఎవరు? ప్రభువు నామమున మనం ఇచ్చేది ఖర్చు చేసేదంతా ఆయన దగ్గర దాచినట్లే కదా!

బీదలను కటాక్షించువాడు ధన్యుడు. ఎందుకంటే హిస్పిటల్ బిల్స్ వుండవు. రోగము కలుగగా ఆయనే వానిని స్వస్థపరచును.

# బ్రాహ్మణ పూజారి సత్యాన్వేషణ



**" విహ్వ్య గోప్తారాం మహక్యాదధిన కర్యుంతి హన్వా యాన పర్యతాసీన్ "**

ఒక ఆదివారం నా చిన్న కుమారుడు కిరణ్ జ్వరంచే నీరసంగా ఉండెను. అప్పటికే వానికి భోజనము లేక 4 దినములైనది. అన్నం పెడితె నాకక్కరలేదని అంటున్నాడు. "మరేమి తింటావు? "అని అడిగితే నాకు గోధుమ రొట్టె కావాలని అడిగాడు. " ఇప్పుడు గోధుమ రొట్టె ఎక్కడనుండి వస్తుంది? " అని వానికి ఎంత చెప్పినా వినకుండా ఉన్నాడు. 4 దినముల నుండి వానికి కలిగిన బలహీనతను చూచి మాకు చాలా బాధగా యున్నది. గోధుమ రొట్టె. గోధుమ రొట్టె అంటూ నిద్రపోయాడు నిద్ర నుండి లేచిన వెంటనే గోధుమ రొట్టె కావాలని అడుగుతాడు. "ఎక్కడ నుండి తేవాలి? సరే." నేనన్నాను " అమ్మాయ్ మనం ప్రార్ధన చేద్దాము? ప్రభువు సాయంత్రంలోగా వీడు నిద్రనుండి లేచే సరికి గోధుమ రొట్టె పంపుతాడు." " అలాగేనండి, రండి ప్రార్ధిద్దాం" అని ఆమె అన్నారు.

పిల్లలిద్దరూ నిద్రపోతున్నారు. అది మధ్యాహ్నం ఒంటి గంట సమయము. మేము ప్రార్ధన ప్రారంబించాము." ప్రభువా! అడవిలో, కేరీతు వాగువద్ద కేగుము? అని నీవు ప్రవక్తయైన ఏలియాకు ఆజ్ఞాపించితివి ఆ వాగు నీరు త్రాగుదువు అచ్చటికి నీకు ఆహారము తెచ్చునట్లు కాకోలము లకు ఆజ్ఞాపించితినని అతనికి తెలియజేసితివి. అతడు పోయి నీ సెలవు చొప్పున యొర్దానునకు ఎదురుగానున్నా కేరీతు వాగు దగ్గర నివాసము చేసెను. అక్కడ కాకోలములకు నీవాజ్ఞాపింపగా ఉదయమందు రొట్టెను మాంసమును అతని యొద్దకు తీసికొని వచ్చుచుండెను. అతడు వాగు నీరు త్రాగుచు వచ్చెను. కొంత కాలమైన తరువాత దేశములో వర్షము లేక ఆ యేరు ఎండిపోయెను. అంతట నీ వాక్కు ఏలియాకు ప్రత్యక్షమై ఈలాగు సెలవిచ్చెను. నీవు సీదోను పట్టణ సంబంధమైన సారెపతు అను ఊరికి పోయి అచ్చట ఉండుము. నిన్ను పోషించుటకు అచ్చట నిన్ను ఒక విధవరాలిని అప్పగించితిని. అందుకతడు లేచి నీ సెలవు చొప్పున సారెపతునకు పోయి పట్టణగవిని యొద్దకు రాగా ఒక విధవరాలు కట్టెలు ఏరుచుండుటచూచి ఆమెను పిలిచి త్రాగుటకు కొంచెము నీళ్ళు తీసుకుని రమ్మని వేడుకొనెను. ఆమె నీళ్ళు తేబోవుచుండగా అతడామెను మరల పిలిచి నాకొక రొట్టె ముక్కను నీ చెతిలో తీసుకురమ్మని చెప్పెను. అందుకామె అతనితో, నీ దేవుడైన యెహోవా జీవము తోడు తొట్టెలో పట్టెడు పిండియు బుడ్డెలో కొంచెము నూనెయు నా యొద్ద నున్నవేగాని అప్పమొకటైనను లేదు. నేనును రోగియైన నా కుమారుడును చావకముందు నేను ఇంటికి పోయి వాటిని నాకును నా బిడ్డకును సిద్దము చేసుకొన వలెనని కొన్ని పుల్లలు ఎరుటకు వచ్చితిననెను. అప్పుడు ఏలీయా ఆమెతో భయపడవద్దు పోయి నేను చెప్పినట్లు చేయుము. అయితే అందులో నాకొక చిన్న అప్పము మొదట నాయొద్దకు తీసుకొని రమ్ము. తరువాత నీకును నీ బిడ్డకు అప్పములు చేసుకొనుము. భూమి మీద యెహోవా వర్షము కురిపించు వరకూ ఆ తొట్టెలో యున్న పిండి తక్కువ కాదు బుడ్డిలో నూనె అయిపోదని సెలవిచ్చెను. అంతట ఆ కదుబీద విధవరాలు యింటికిపోయి దైవజనుడు చెప్పిన మాట చొప్పున చేయగా అతడును, ఆమెయు, ఆమె యింటివారును అనేక దినములు భోజనము చేయచువచ్చిరి. అటు తరువాత ఆ బీద విధవరాలి కుమారుడు ప్రాణము నిలువజాలనంత వ్యాధిగల చిన్న వాని మీద ముమ్మారు తాను పార చూచుకొని యెహోవా నా దేవా ! నామొఱ్ఱ ఆలకించి యీ చిన్నవానికి ప్రాణము మరల రానిమ్ము అని నిన్ను ప్రార్ధించగా నీవు తండ్రి ! ఆ ప్రార్ధనవిని ఆ బాలుని జీవింప జేసావు. ఏలియాను పోషించితివి.

ఏలియాను పోషించాలని అతనిని నీవు ఒకచోట మరోక చోటుకు అచ్చట నుండి వేరోక ఊరుకు నడిపించితివి. అద్భుతములు గాని, ఆశ్చర్యకార్యాములు గాని నీవు చేయాలని, నీ నామమునకు మహిమ తెచ్చుకొవాలని గాని లేక సారెపతు గ్రామస్థులు నీ వైపు తిరిగి రక్షణ పొందాలని నీవీ కార్యము చేయలేదు. అలాగుననే నా తండ్రి! నీ దాసుడనైన నన్ను, నా కుటుంబాన్ని జ్ఞాపకమునకు తెచ్చుకొనుము.

నీ దాసుడనైన నా బిడ్డలు రొట్టెలు కావాలెనని నాలుగు దినములైనది యేడుస్తుయున్నారు. కరుణించిన యీ పట్టణ మందు రొట్టె లభించకపోదు. నీవాజ్ఞాపించగా నీ సెలవు చొప్పున యీ పట్టణములో జనులు నీ దాసుని యింటికి

పిండితేక పోదురా?" అని ప్రార్థించితిని. ఆమెన్ అని అన్న వెంటనే కొన్ని స్వరములు ఆమెన్ అని అనటం విని కండ్లు తెరచి నేను, రెబెకా గారు చూచి విభ్రాంతి నొందితిమి.

మా ప్రార్థన మధ్యలో ముగ్గురు విశ్వాసులైన సహోదరులు మోకరించి యున్నారు. అందులో ఒక సహోదరీ. " బ్రదర్ ఈ రోజు గోధుమలు పది కేజీలు పిండి ఆడించి తెప్పించాను. సాయంకాలం రొట్టెలు చేసుకుందాములే అని అనుకొని మధ్యాహ్నం నిద్ర పోవుచుండగా ప్రభువు మీకు కొంత ప్రధమ ఫలము యివ్వమని ప్రేరేపింపగా డబ్బాలో రెండు కేజీలు తెచ్చానండి అదుగో మీ వెనుక తట్టు డబ్బాను ఉంచి ప్రార్థనలో మోకరించాను. మన ప్రభువు ఎంత గొప్పవాడండి? అని ఆమె ఆశ్చర్యపోవుచుండగా, అంతలో ఒక సహోదరుడు బి.ఎ.బి.ఇ.డి. టీచరు, ఆన్యుడు, అప్పుడప్పుడు ఆయనకు వాక్యం చెప్తూంటాను, వచ్చి ప్రెయిస్ ద లార్డ్ ఆంకుల్ అంటూ అంకుల్ నిన్న రేషన్ స్టోర్‌లో మంచి గొధుమలు వచ్చియుండుట చూచి పది కేజీలు గోధుమలు తీసుకొని ఎండలో ఎండబెట్టి యింట్లో వాటిని భాగుచేయించి నిన్ననే పిండి చేయించాను కాని తీరిక లేక నిన్న మీ యొద్దకు తేలేకపోయాను" అని అంటూ ఒక సంచితో పది కేజీల పిండి పెట్టాడు. అందరమూ కన్నీరు కార్చుచూ దేవుని క్రియల కొరకు స్తుతులు చెల్లించాము. ఇందును గూర్చి –"దేవుడు తన్ను ప్రేమించు వారి కొరకు ఏమి సిద్ధపరచెనో అవి కంటికి కనపడలేదు, చెవికి వినబడ లేదు. మనుష్య కుమారులకు గోచరము కాలేదు" అను మొదటి కొరింధీ 2.9లో యున్నట్లు నిన్ననే నా కొరకు దేవుడు పిండిని సిద్ధపరచి ఆ పిండి నేడు యీ సమయం వరకూ నాకు కనిపించలేదు, వినిపించలేదు, నా హృదయానికి గోచరము కాలేదు.

ప్రియులారా ! గమనించితిరా? యేసుప్రభువు ఎంత గొప్ప దేవుడు. యేసు అనగా రక్షకుడు ఆని అర్ధము. నీ ఆపద కాలమందు నిన్ను రక్షించువాడు. ఆయన చూస్తున్న దేవుడు. నన్ను నా పరిస్థితిని చూడగలిగాడు, ఆయన వింటున్న దేవుడు, నా మొఱ్ఱ వినగలిగాడు. యేసు. నిన్న నేడు నిరంతరము ఏకరీతిగా యున్నవాడు. ఏలియాను పోషించిన వాడు నన్ను, నా పరివారమునకు పోషించిన వాడు నిన్ను పోషించాడా? పరిశుద్ధ గ్రంధమను బైబిలులో 33 వేల దేవుని వాగ్దానములున్నవి. నీవెప్పుడైన ఆ పరిశుద్ధ గ్రంధమును చదివితివా? లేనియెడల ఇప్పుడే చదువుము. అందులోనున్న దేవుని వాగ్దానాలు చేతపట్టుకొని మోకరించి ప్రార్థించుము అలనాడు నా మొఱ్ఱ వినిన దేవుడు నీ మొఱ్ఱ వినును. నీ కుత్తర మీచ్చును. అడుగుడి మీ కియ్యబడును అని యేసు నిన్ను ఆదేశించుచున్నాడు. ఆయన ఆజ్ఞకు విధేయత చూపుము "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసు నందు మహిమలోని ప్రతి అవసరమును తీర్చును" అని, ఫిలిప్పీ 4.19లో వాగ్ధానము చేయుచున్నాడు నీ జాతి యేదైననూ నీ వంశము యేదైననూ, నీ మతము యేదైననూ అవి దేవునికి అక్కరలేదు. నీవే దేవునికి కావలెను. నిన్నే పిలుచుచున్నాడు. నీది యే తెగకు చెందిన క్రైస్తవ్యమైననూ సరే. నీవు రక్షింపబడి మరల పాపములో పడిపోయిననూ సరే యేసు నిన్ను పిలుచుచున్నాడు. "ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా నాయొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేతును" మత్తయి 11.28.

అటు పిమ్మట ఆ సహోదరికి కుమారులుండెను వాడు 4 సం॥ల నుండి నెఫ్రైటీస్ అనువ్యాధితో బాధపడుచుండెను వాని తల్లి గారైన ఆ సహోదరి (గోదుమ పిండి తెచ్చిన సహోదరి) గొప్ప విశ్వాసి మరియు పట్టుదల గల ప్రార్థనా పరురాలు ఆ కుమారుని స్వస్థత కొరకు అనేక ప్రార్థనలు జరిపించారు. అనేకులకు ఉత్తరములు వ్రాసి ప్రార్థన సహకారములు కోరినారు. ప్రభువు తన కుమారుని స్పర్శించలేదు. ఎందుకనగా వారి రాబడిలో ప్రభువు కొరకు దశమ భాగము గాని, ప్రధమ ఫలము గాని వారు తీసి యెరుగరు. ప్రియచదువరి! నీవు ఏ క్రైస్తవ్యములో యున్ననూ, నీవు ఎన్ని ఉపవాసములు చేసిననూ ఎంత మందితో ప్రార్థనలు చేయించుకున్నను ప్రయోజనముండదు. కారణము నీవు దేవుని వాక్యమునకు విధేయత చూపక పోవడమే. వాక్య మేమంటుంది? నాకిచ్చి శోధించుము అంటుంది. "నా కిచ్చినటులైనచో నిన్ను దీవించెదను అని దైవవాక్యం ప్రతిజ్ఞ చేయుచున్నది. అటులైనచో మరి నీవిచ్చుచున్నావా? దశమ భాగము అంటే 20 రూ॥లు కాదు, 50రూ॥లు అంత కన్నా కాదు. దశమ భాగము అనగా దశమ భాగమే. కొన్ని కుటుంబాలలో భర్యా భర్తలు పని చేస్తు రెండున్నర వేలు లేక మూడు వేలు ప్రతి నేల జీతమందు కొనవచ్చు వారి ధశమ భాగం 50 రూ॥లు కాదు 100 రూ॥లు అంతకన్న కాదు వాళ్ళు మోసగాళ్ళు. దేవునికే మోసం చేస్తారు అట్లు నీవు కూడ చేస్తున్నావు కదూ?

ధారావాహిక

# నిత్యజీవజలము

**4**

యేసు క్రీస్తు వారు ప్రవక్తల మాటలను అప్పటి ప్రజలకు లేఖనముల నుండి తిరిగి చెప్పుట మనం గమనించగలము. మత్తయి13:14లో యెషయ ప్రవక్తచెప్పిన ప్రవచనమును, ఇంకా అనేక చోట్ల (యోహాను 13:18, 15:25 17:12) లేఖనములను ఎత్తి చెప్పుటలో యేసుక్రీస్తువారు పరిశుద్ధ వాక్యము దేవుని వాక్యమని రూఢిపరచుచున్నారు. ఇంకా రూఢిగా చెప్పలంటే లూకా 24:25-27,44 వచనములో మనం చూస్తే యేసుక్రీస్తువారు పునరుత్థానుడైన తరువాత ఎమ్మాయి అను గ్రామమునకు వెళ్ళుచుండిన ఇద్దరు శిష్యులతో "అవివేకులారా!" "మందమతులారా" అని సంభోదించాడు. కారణమేమంటే యేసుక్రీస్తువారి పునరుత్థానమును గురించిన ప్రవక్తల పలుకులు వారు నమ్మలేదని. యేసుక్రీస్తువారు ఈ సంధర్భములో (లూకా 24:13నుండి చివరి వరకు) మోషే ధర్మశాస్త్రము, ప్రవక్తల గ్రంధము, కీర్తనలలో వ్రాయబడిన యధార్ధతను ఎంత గట్టిగా నొక్కి చెప్పియున్నారో అర్ధమవు తుంది. ఆయన ఒకసారి సమాజ మందిరములోనికి వెళ్ళి నప్పుడు (లూకా 4:17) యెషయా గ్రంధపు చుట్టను విప్పి (యెషయా 61:1,2) చదివి ఈ లేఖనము నెరవేరినదని వారితో చెప్పెను. ఇలా ఆయన ప్రవక్తల ప్రవచనములను అనగా దైవావేశము వలన కలిగిన ఈ లేఖనములు దేవుని వాక్యముగా అప్పటి ప్రజలకు వక్కాణించి యున్నారు. చరిత్ర కూడా చెవుతుంది పరిశుద్ధ గ్రంధము యధార్ధమైనదని. గార్డన్ లిండ్‌సె గారు వ్రాసిన ఒక పుస్తకములో ఆయన కొన్ని ఉదాహరణలు ఇచ్చాడు.

ఐగుప్తు బబులోనులలో జరిగిన భూగర్భ పరిశోధనలలో నిజముగా సంభవించినదని ఋజువుకాబడినది. అబ్రాహాము చిన్ననాటి ప్రాంతమైన "ఊరు" అను పట్టణము ఒకప్పుడు తెలియబడలేదు. అయితే త్రవ్వకములలో "ఊరు" యొక్క చాలా భాగము వెలువడినది. సొదొమ, గొమొఱ్ఱా పట్టణములు అగ్నిచే నాశనమైన విషయాలు ఈ మధ్య కాలమునాటి భూగర్భ పరిశోధనలలో ఆ పట్టణ ప్రాంత ప్రాంగణములలో చాలా పెద్దయెత్తున "సల్ఫర్ బిటుమన్" ఉన్నట్లుగా కనుగొనబడినది. యెహోషువా 3వ అధ్యాములో, యొర్దాను నది పైనుండి వచ్చు నీరు ఆగిపోగా ఇశ్రాయేలీయులు ఆరిన నేలను నడచిరనిన విషయం నమ్మలేదు. అయితే 1927లో ఇలాగే యొర్దాను నది పైనుండి వచ్చు నీరు కొన్ని గంటలు ఆగినట్లుగా చరిత్ర చెపుతుంది. ఇలా ఎన్నో విషయాలను ఆయన వ్రాశాడు.

ఈ దైవ గ్రంధము యేసు క్రీస్తు వారు ఎక్కడ జన్మిస్తాడో చెపుతుంది. క్రీస్తుకు పూర్వం 5వందల సం॥లకు పూర్వమే యేసుక్రీస్తు వారు ఈ భూలోకములో జన్మించక ముందే ఆయన యొక్క ఉనికి ఉన్నట్లుగా చెప్పాడు. "పురాతన కాలం మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను." (మీకా 5:2). అంతేకాక ఆయనబేత్లెహేములో జన్మిస్తాడని ప్రవచించాడు. గర్భముతో ఉన్న మరియ కాని ఆమె భర్త యోసేపు కాని ఊహించి ఉండరు వారు ఇశ్రాయేలు దేశములోని నజరేతు నుండి బేత్లెహేమునకు వస్తారని. కాని రోమా చక్రవర్తియైన ఔగుస్తు వలన ఆజ్ఞ ఇవ్వబడి ప్రజా సంఖ్యలో వారి పేర్లు నమోదు చేసుకొనుటకు తమ ప్రయాణం తప్పలేదు. వారు బేత్లెహేములో నుండగా ఆమె ప్రసవ దినములు నిండి బాలయేసుని కని సత్రములో స్థలము లేనందున పశుల తొట్టెలో పరుండ బెట్టెను. మీకా ప్రవచనము దేవుని మూలము గానే కదా పుట్టింది. అలాగే యేసు వారు ఒక కన్యకకు జన్మిస్తాడని క్రీ॥పూ॥ 8వ శతాబ్దములోని యెషయా ప్రవక్త ద్వారా పలకలేదా ! కన్యక గర్భము ధరించి ఒక కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను అను పేరు పెట్టును. (యెషయా 7:14). అలాగే మత్తయి 1:18లో చెప్పబడినట్లు "ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాక మునుపు ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా ఉండెను". అదే అధ్యాయము 21వ వచనములో ప్రభువు దూత యోసేపునకు స్వప్నమందు ప్రత్యక్షమై ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినదని సాక్ష్యమిచ్చెను.

ప్రవచనములు యేసుక్రీస్తు వారి పరిచర్యను గూర్చి కూడ పలుకబడినవి. యెషయా 61లో " ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదకి వచ్చియున్నది దీనులకు సువార్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను. నలిగిన

హృదయము గలవారిని దృఢపరుచుటకును, చెరలోనున్నవారికి విడుదలను బంధింపబడిన వారికి విముక్తిని ప్రకటించుటకును యెహోవా హితవత్సరమును మన దేవుని ప్రతి దండన దినమును ప్రకటించుటకును. దుఖాఃక్రాంతులందరిని ఓదార్చుటకును..... యేసుక్రీస్తు వారు ఈ పరిచర్యలో ఉండగా చెరసాలలో ఉన్న బాప్తిస్మమిచ్చు యోహాను ఈ సంగతులు విని "రాబోవు వాడవు నీవేనా, మేము మరియొకని కొరకు కనిపెట్టవలెనా?" (మత్తయి 11.4) అని తన శిష్యులను పంపినపుడు యేసు వారిని చూచి -మీరు వెళ్ళి విన్న వాటిని కన్న వాటిని యోహానుకు తెలుపుడి. గ్రుడ్డి వారు చూపు పొందుచున్నారు... బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది" (మత్తయి 11:4-6). ఇంకా ఇలాగ యేసుక్రీస్తు వారు పొందబోవు మరణము గూర్చి, కీర్తనాకారులు, యెషయా భక్తుడు ప్రవచించియున్నారు.

అందుకే ఈ పరిశుద్ధ గ్రంథము యధార్థమును, దేవుని వాక్యమై ఉన్నదని నమ్ముచున్నాను. మరియు సైన్సు ఏ విధంగా ఈ వాక్యమును దైవవాక్యమని ఋజువు చేయుచున్నదో తెలుసుకుందాం.

"మీకు తెలియదా? మీరు వినలేదా? మొదటి నుండి ఎవరునూ మీతో చెప్పలేదా? భూమిని స్థాపించుటను బట్టి మీరు దాని గ్రహింపలేదా? ఆయన ఆసీనుడై యున్నాడు...... (యెషయా 40:21,22). అందరూ భూమి బల్లపరుపుగా ఉండేదని ఇప్పటికి 500ల సం॥ల పూర్వము అనుకునేవారు. కొంత మంది ఖగోళశాస్త్రజ్ఞులు ఆకాశములను గ్రహించి భూమి గుండ్రముగా నున్నదని చెప్పినప్పుడు వారిని దూషించి, హింసించి నానా దుర్భాషలాడినారట. అయితే క్రీ.పూ 8వ శతాబ్దములోనే యెషయా ప్రవక్త భూమి గుండ్రంగా నున్నదని వర్ణించాడు. భూమి బల్లపరుపుగా ఉన్నదని చెప్పేవాళ్ళలో కొందరు ఈ భూమి క్రింద పెద్ద పెద్ద స్థంబాలు ఆధారముగా ఉన్నాయని అనేవారు. అయితే యోబు 26:7లో " శూన్యము పైని భూమిని వ్రేలాడచేసెను" అని వ్రాయబడినది. భూమి తన చూట్టూ తను తిరుగుచూ సూర్యుని చుట్టూ తిరుగుట వలన కదా మనకి రాత్రి, పగలు,ఋతువులు కలుగచున్నవి! ఇది బైబిల్ యేసుక్రీస్తు ద్వారా పలుకబడలేదా!

టెలిస్కోపు కనిపెట్టబడక ముందు కొన్ని వందల వేల నక్షత్రాలు అనుకొనేవారు. అయితే ఈ మధ్య కాలములోనే కొన్ని వందల లక్షల నక్షత్రాలున్నాయని, ఆ తరువాత లెక్కపెట్టలేనన్ని కోట్ల కోట్ల నక్షత్రాలున్నాయని చెపుతున్నారు. అయితే ఆదికాండము 15:5వ వచనములో యెహోవా దేవుడు అబ్రాహాముతో "నక్షత్రములను లెక్కించుటకు నీచేతనైతే లెక్కించుము అని చెప్పి, నీ సంతానము అలాగవునని చెప్పెను". యిర్మియా 33:22లో యెహోవా యిర్మియాకు ప్రత్యక్షమై " ఆకాశ నక్షత్రములను లెక్కింపశక్యము కానట్టుగాను, సముద్రపు ఇసుక రేణువుల నెంచుట ఆసాధ్యమైనట్లుగాను..." మనం చూస్తాము.

చాలా కాలం క్రితం వరకు విజ్ఞాన ప్రపంచమునకు నక్షత్రములు లెక్కకు మించినవి అవి కొన్ని వందల వేల గెలాక్సిలలో వందల వేలకు మించినవని తెలియదు. అయితే పరిశుద్ధ గ్రంధమునకు తెలుసు ఎందుకంటే దాని కర్త యెహోవా దేవుడు కనుక.

యోబు 38,39 అధ్యాయములలో యెహోవా దేవుడు యోబును అనేక ప్రశ్నలడుగుచు వాటిలో విద్యుత్ తరంగముల గూర్చి మాట్లాడుచున్నాడు. రేడియోను గురించి యోబుకు తెలియదు. అయితే యెహోవా దేవుడు "మెరుపులు బయలు వెళ్ళి.... చిత్తము నీతో ఉన్నామని నీతో చెప్పినట్లు నీవు వాటిని బయటకు రప్పింపగలవా? అని రేడియో తరంగములను గూర్చి మాట్లాడినట్లు బైబిల్‌లో లిఖించబడినది.

భూమిలో ప్రతి వంద అడుగుల లోతుకి ఒక డిగ్రీ వేడి పెరుగుతుంది. ఈ మధ్యకాలములో విజ్ఞాన శాస్త్రము 50 మైళ్ళ లోతు తరువాత తట్టుకొలేని వేడి పుడుతుంది అని చెపుతుంది. అయితే పరిశుద్ధ గ్రంధములో "భూమి నుండి ఆహారము పుట్టును.దాని లోపలి భాగము అగ్నిమయమై నట్లుండును" (యోబు 28:5) అని వ్రాయబడినది. అంత్య దినములలో ఇద్దరు దైవసాక్షులను జయించిన అంత్యక్రీస్తు తన జయచిహ్నముగా మూడుదినములన్నర ఆ ఇద్దరి శవములను సమాధి చేయక సంత వీధులలో పడవేయగా ప్రజలకును, ఆయాభాషలు మాటలాడు వారికిని, జనములకును సంబంధించిన వారు మూడు దినములున్నర వారి శవములను చూచుచూ, అంటే భూ నివాసులందరు చూస్తారు........ఎలా? ఉపగ్రహముల ద్వారా, టి.వి లలో చూస్తారని టెలివిజన్ యొక్క ఆవిర్భావాన్ని ముందుగానే ప్రవచింపబడినది.

# శాశ్వత రక్షణ

## (రక్షణ యొక్క శాశ్వత భద్రత)

పరలోక రాజ్యము - ఇదే వెయ్యేండ్లు పరిపాలన లేక క్రీస్తు రాజ్యము దీనిలో ప్రవేశించటానికి రక్షించబడిన విశ్వాసులకు క్రియలు కావాలి. రక్షించబడిన విశ్వాసులు మాత్రమే ఇందులో ప్రవేశిస్తారు. అయితే సత్క్రియలు కలిగివుండాలి. తిరిగి జన్మించిన తరువాత జీవించే క్రైస్తవ జీవిత సరళిని బట్టి లేక వారి క్రియలను బట్టి అనుకూల, ప్రతికూల ఫలాలు విశ్వాసి ఇక్కడ పొందుతాడు. 2కొరింధీ 5:10లో వ్రాయబడిన "తాము జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే, చెడ్డవైనను సరే దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడు పొందునట్లు మనమందరము క్రీస్తు న్యాయపీఠము యెదుట ప్రత్యక్షము కావలెను". ఇది వేయ్యేండ్లు పరిపాలనలోనే జరుగుతుంది. (రోమా 14:10, మత్తయి 16:27, 1పేతురు 1:17 ప్రకటన 11:18). వెయ్యేండ్ల పరిపాలన తరువాత వెయ్యేండ్ల పరిపాలనలో శిక్ష పొందినవారు ఫలములు పొందినవారు అందరూ కలసి నిత్యజీవములో ప్రవేశించి సదాకాలము క్రీస్తుతో ఉంటారు.

"నిత్యజీవము- పరలోక రాజ్యము" ఈ రెంటిని గురించి బైబిలులో చాలాసార్లు వివరించబడినప్పటికి ఒకేసారి రెంటిని గూర్చి వివరించబడలేదు. ఒకసారి ఒకదానిని ఇంకొకసారి ఇంకొక దానిని గూర్చి వివరించబడింది. ఈ రెండు సత్యాలను వాటివాటి సందర్భాలను బట్టి బోధించాలి. విశ్వాసుల పునరుత్థానములో, విశ్వాసుల ఆత్మలు మొదట క్రీస్తు వేయ్యేండ్ల పరిపాలనలో ఆ తరువాత నిత్యజీవములో ప్రవేశిస్తాయి. సాధారణంగా ఇక్కడ తప్పుగా బోధ జరుగుతుంది. వెయ్యేండ్ల పరిపాలనను నిత్యజీవమును ఒకదానినొకటి కలిపి బోధిస్తారు. వేయ్యేండ్ల పరిపాలనకు ఒక అంతము వున్నది. నిత్యజీవమునకు అంతము లేదు. వెయ్యండ్ల పరిపాలనలో జరిగిన సంగతులు నిత్యజీవములో జరుగుతాయని బోధిస్తారు. అందువలననే పొరపాటు జరుగుతుంది. రక్షించబడినవారు అనగా నిత్యజీవముకు వారసులైన వారు ఈ వేయ్యేండ్ల పరిపాలనలోనే వారి క్రైస్తవ జీవిత నడకలో చేసిన తప్పులను బట్టి శిక్ష అనుభవిస్తారు. ఎందుకంటే ఇది ఉచితంకాదు (దానము కాదు) క్రియల వలన పొందేది. నిత్యజీవమునకు వారసులైన వారందరు ఈ వెయ్యేండ్ల పరిపాలనలో వారివారి క్రియలను బట్టి ఫలములు పొందుతారు. (2కొరింధీ 5:10) వారు జీవించిన విలువలను బట్టి మంచి ఫలములు, కిరీటాలు పొందుతారు. వారు సరైన జీవితము జీవించి ఉండక పోతే దానికి తగినట్లుగా శిక్షలు పొందుతారు. ఆ తరువాత శిక్షపొందిన వారు, మంచి బహుమతులు పొందిన వారు అందరు నిత్యజీవితంలో ప్రవేశిస్తారు. ఎందుకంటే వీరందరు నిత్యజీవమునకు అర్హులే, తిరిగి జన్మించినవారే, కుమారులే. తప్పులను బట్టి శిక్ష అనుభవిస్తారే గాని స్వాస్థ్యమును పోగొట్టుకొనరు (కీర్తనలు 89:30-34). దేవుడు తన బిడ్డలను శిక్షిస్తాడే గాని నశింపజేయడు (సామెతలు. 19:18). మరొకసారి గుర్తుంచుకొండి వేయ్యేండ్ల పరిపాలన వేరు నిత్యజీవితము వేరు. యోహాను. 3:16 లోయేసు నిత్యజీవము ఇవ్వటానికి వచ్చాడు అని వ్రాయబడింది కాని పరలోక రాజ్యము ఇవ్వటానికి కాదు. తర్జుమాలో కూడా ఈ విషయంలో కొంత పొరపాటు జరిగింది.

యూదులు మెస్సయ్య రాజ్యము కొరకు అనగా క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలన కొరకు ఎదురు చూశారే కాని నిత్యజీవము కొరకు కాదు. హెబ్రీ భాషలో నిత్యజీవము అనే పదము లేదు. యుగము అనే పదమునే నిత్యజీవముగా వారు వాడేవారు. మత్తయి 19:16 లో ఒకడు నిత్యజీవము పొందుటకు నేను ఏ మంచి కార్యము చేయవలెనని యేసుని అడిగాడు. నిత్యజీవమునకు మంచి కార్యము అనగా క్రియలు అవసరం లేదు. అది ఉచితము. అంటే తర్జుమాలో జరిగిన పొరబాటు పరలోకరాజ్యమునకు బదులుగా నిత్యజీవము అని తర్జుమా చేయబడినది. తరువాత భాగాలలో ఈ విషయం వివరించబడింది.

కనుక క్రీస్తు బలి అర్పణము ద్వారా మనకు లభించిన నిత్యజీవమును క్రియల ద్వారా మనము సంపాదించుకోవాలి అని చెప్పడం తప్పు. నిత్యజీవము కొరకైన కార్యములన్నీ క్రీస్తే మన పక్షముగా చేసి ముగించాడు. మనము పొందవలసిన శిక్ష ఆయనే పొందాడు కనుక నిత్యజీవము కొరకు మనము క్రియలు చేయనవసరం లేదు. దేవుని కృపలో ఉచితముగా

(దానముగా) పొందే నిత్యజీవము విస్వసించిన వారందరికి ఒకే విధముగా ప్రాప్తిస్తుంది.

"ప్రతి ఫలము" అనగా వారివారి క్రియలను బట్టి వారివారి అర్హతలను బట్టి వచ్చే జీతము. దాని ఫలము శిక్ష గాని మేలు గాని అవొచ్చును. వానివాని క్రియల చొప్పున ప్రతివానికి ఇచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా దగ్గర ఉన్నది. ఇది వెయ్యేండ్ల పరిపాలనలో జరిగే కార్యము. జీతము అంటే చేసిన పనికి పొందే ప్రతిఫలం. కాని నిత్యజీవము కాదు. నిత్యజీవము అనేది దేవుని ఉచిత కృపవలనే పొందుతాము అని పౌలు భక్తుడు తన పత్రికలో నొక్కి ఒక్కాణించాడు (ఎపెసి 2:8-9, రోమా 11:6, గలతీ. 2:16,21).

ఈ రెండు సత్యాలను వాటి వాటి సందర్భాలను బట్టి భోధించాలి. లేకపోతే ఒక సత్యాన్ని వివరించే సందర్భంలో పొరపాటున రెండొవ సత్యాన్ని బోధించే అవకాశం ఉంది. ఉచితముగా కుమారుడైన క్రీస్తు బలియార్పణ ద్వారా మనకు లభించిన "నిత్యజీవము"ను క్రియల ద్వారా మనము సంపాదించుకోవాలి అని తప్పుగా బోధించే అవకాశం కలదు. నిత్యజీవము అనేది దేవుని కృప ద్వారా వచ్చే "బహుమతి" (దానము). అయితే ఈ నిత్యజీవము క్రియల ద్వారా వచ్చే "ప్రతిఫలం" అని బోధించటం తప్పు. దేవుని కృప ద్వారా క్రీస్తునందు మనము ఉచితముగా పొందిన బహుమతియే నిత్యజీవము. క్రియల వలన కలిగినది కాదు అని పౌలు స్పష్టముగా చెప్పాడు. క్రియల వలన పొందేది "ప్రతిఫలం" అని బైబిల్‌లో స్పష్టంగా వ్రాయబడి ఉన్నది. ఎవని క్రియల చొప్పున వానికి ఫలము అనుగ్రహించబడుతుంది (2 కొరింథీ. 5:10). ప్రతిఫలము అనే మాటకు చేసిన దానిని బట్టి ఇచ్చే జీతము లేక వేతనము అని అర్థము. "బహుమతి" (దానము), వేతనమును కలిపి బోధించుట వలననే నిత్యజీవమును గూర్చిన సత్యం విశ్వాసులకు సరిగా అర్థం కావటంలేదు. అలావాడకపోవటం వలననే నిత్యజీవ మును గుర్చిన గందరగోళ పరిస్థితి ఏర్పడింది. " బహుమతి (దానము) గా వచ్చిన నిత్యజీవము గూర్చి చెప్పాలంటే ఇది క్రీస్తు సిలువలో ముగించి సమాప్తి చేసిన క్రియద్వారా మనము పొందాము (యోహాను 1:4) "బహుమతి" (దానము) అనేది పొందే వాని యొక్క క్రియల మీద ఆధారపడిలేదు. ఇచ్చే వాని బట్టి ఔన్నత్యాన్ని బట్టి ఉంటుంది. ఇది దేవుని కృపయే గాని, క్రియల వలన కాదు. ఎవరు అతిశయపడకూడదు అని పౌలు భక్తుడు తన పత్రికలో నొక్కివొక్కాణించాడు. (ఎఫెసి. 2:8-9, రోమా 11:6, గలతీ. 2:16,21). చాలా వాక్యాలు, మనము చేసే క్రియలను బట్టి, మంచిగాని, చెడుగాని ఫలితాలను పొందు తాయని వివరించాయి (ప్రకటన 20:12-15). జీవ గ్రంథంలో పేరు నమోదు చేయబడినవారు మాత్రమే ఈ శిక్షను తప్పించుకొనగలరు.

ఇప్పుడు నిత్యజీవము అనేది దేవుని ఉచిత కృపయే గదా. క్రియల వలన కాదు గదా విశ్వాసులు యధేచ్ఛగా పాపము చేయవచ్చును గదా! అని చాలా మంది ప్రశ్నిస్తుంటారు అలా ఎన్నటికి వీలు లేదు. అది చాలా తప్పు. " మోసపోకుడి దేవుడు వెక్కిరించబడడు.", "సర్వశక్తుడు న్యాయము తప్పడు" "ఆయన త్రాసు సరియైన గుండు గలది", "వాని వాని క్రియల చొప్పున ప్రతి వానికి ప్రతి వానికి ఇచ్చుటకు నేను సిద్ధపదచిన జీతము" అని వ్రాయబడియున్నది. "వాని వాని", "ప్రతి వాని" అంటే విశ్వాసి యైనవాడు గాని, అవిశ్వాసియైనవాడు గాని అని అర్థము. కాబట్టి విశ్వాసులు కూడా వారి క్రియల చొప్పున క్రీస్తు న్యాయ పీఠము ఎదుట తీర్పు పొందెదరు (2 కొరింథీ 5:10, రోమా 14:10, మత్తయి 16:27, 1పేతురు 1:17, ప్రకటన 11:18) విశ్వాసిలో పాతదైన శరీరము, తిరిగి జన్మించుట ద్వారా కలిగిన నూతన జీవము "ఆత్మ" రెండు ఒకేసారి పనిచేస్తుంటాయి. గమనించండి తిరిగి జన్మించేది ఆత్మయే గాని శరీరము గాదు ఆత్మ తిరిగి జన్మించినా శరీరము బ్రతికే ఉంటుంది కాబట్టి శరీరము కూడ పనిచేస్తుంది. అందుకే ఆత్మకు శరీరానికి పోరాటమని పౌలు స్పష్టంగా వివరించాడు. క్రైస్తవులు తీర్పు పొందుదురా? జవాబు 1కొరింథీ 3:8-15. యోహాను భక్తుడు తన పత్రిక (1యోహాను 1:9)లో క్రైస్తవులను ఉద్దేశించి వ్రాసినదేమిటంటే "మనము" పాపము లేని వారమని చెప్పుకొనినట్లయితే అని వ్రాశాడు. విశ్వాసి తిరిగి జన్మించినప్పుడు ఆత్మ తిరిగి జన్మించింది. కాని శరీర కార్యాములతో పుట్టుకతో వచ్చిన శరీరము కూడా జీవించే ఉంటుంది. కనుక ఈ రెండింటికి పోరాటం. నూతనంగా జన్మించిన ఆత్మ ఆనగా దేవుని ఆత్మ మన ఆత్మతో సంధించినప్పుడు తిరిగి జన్మించిన ఆత్మ అనగా దేవుని బీజము మూలముగా జన్మించిన ఆ ఆత్మ (అంతరంగ పురుషుడు లేక జీవుడు). రక్త మాంసము వలన వాడు కాదు. కనుక పాపము చేయదు, పాపము చేయజాలదు (1యోహాను 3.9).

# మహా యజ్ఞమ్

పురుష ప్రజాపతి యజ్ఞార్పణ భావాన్ని, మార్పు చేసుకొవడం చేత దేవుడు తన శాశ్వతమైన రక్షణ మార్గాన్ని, యేసుక్రీస్తు యొక్క సిలువ మరణం ద్వారా వెల్లడించాడు. క్రీస్తు అవతరించక ముందే ఏర్పరచబడిన ప్రణాళిక ఇది. "పూర్వకాలమందు నానా సమయాలలోను, నానా విధముల గాను ప్రవక్తల ద్వారా, మన పితరులతో మాట్లాడిన దేవుడు, ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాట్లాడెను. అయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను. (హెబ్రి 1:1.2)

ప్రసిద్ధమైన ఈ వాక్యము నుండి, మనం ఊహించ గలిగిన సత్యం ఉంది. మానవుని సకల ప్రయత్నాలలో, ఆ కుమారుడు ప్రత్యాక్షమై ఉన్నాడని, ఋజువు చేస్తూ "తన మహాత్యముగల మాట చేత, సమాస్తమును నిర్వహించు చున్నాడను విషయం, మనం పాటించునట్లు" ఆయన ఇశ్రాయేలు ప్రవక్తలనే గాక హిందూ మత ఋషులను కూడా ప్రభావితం చేశాడు. ఆయనెన్నడూ తన వాక్కును తప్పిన వాడు కాడు. క్రీస్తు, ఆ పురుషుని గుఱించి తెలుసుకోమని ఉపని షత్తులు ఆజ్ఞాపిస్తున్నా, హిందూ ధర్మానుసారులకు ఇంకా తెలియలేదని అనేకులు అభిప్రాయం. హిందూ ధర్మంలో క్రీస్తును గూర్చిన సత్యం ప్రకటితమైనప్పటికీ, ఈనాటి మత తత్వాలు అంగీకరింపక పోవచ్చు. ఐతే క్రీస్తు విషయంలో మనకందరికీ, సామాన్యగ్రహింపు కలిగి, క్రీస్తు యుగ పురుషుడని అంగీకరిస్తున్నాం. ఆయనలో మనకు ఏలాటి విభేదాలు లేవు. వాస్తవానికి మానవ జాతి సమైఖ్యత అంతా, ఆయన పైనే ఆధారపడి ఉంది. ఆయనే పురుష ప్రజాపతి, మానవుడైన యేసుక్రీస్తు. ఈ విషయంలో అందరి అభిప్రాయం ఒక్కటే-ఎఫెసీ విశ్వాసులకు వారి పూర్వపు అనైక్యత ప్రస్తుతం క్రీస్తునందలి సమైక్యతను గుర్తు చేస్తూ " ఆయన (క్రీస్తు) మన సమాధానమై ఉండి మీకును మాకును ఉండిన ద్వేష మును అనగా విధి రూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుట చేత మధ్య అడ్డుగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను" (ఎఫెసి 2.14).

**యేసు ఆ బలియార్పణ గొఱ్ఱె పిల్ల - దేవుని గొఱ్ఱె పిల్ల**

"ఇదిగో లోక పాపమును మోసికొని పోవు దేవుని గొఱ్ఱె పిల్ల (యోహాను 1:29) యేసు తన శుభవార్త ప్రకటనను ప్రారంభించే ముందు, బాప్తిస్మమిచ్చు యోహాను యేసును, బల్యర్పణగా వచ్చిన దేవుని గొఱ్ఱె పిల్ల అని సకల ప్రపంచానికి పరిచయం చేశాడు. ఆ యోహాను ఎందుకు యేసును గొఱ్ఱె పిల్ల అని సంభోదించాడు? ఇశ్రాయేలియుల హృదయ లోతుల్లో, ఈ పస్కా బలి స్థిరపడింది. ఇది ప్రతి పస్కానాడు ఆచరింపబడేది. పస్కా అర్పణలన్నీ పరిపూర్ణమగునట్లు వాస్తవమైన పస్కా గొఱ్ఱెపిల్ల (యేసు) వచ్చినప్పుడు, పరిశుద్ధాత్మ వశుడై, యోహాను, "ఇదిగో లోక పాపములు మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల" అని స్పష్టంగా ప్రకటించాడు.

యేసు బలియై, పునరుత్థానుడైన పిదప పౌలు వ్రాసిన మాటలు చుద్దాం..."క్రీస్తు అను పస్కా గొఱ్ఱెపిల్ల వధింపబడెను (1కొరింధీ. 5:7). ఈ బలియార్పణ ఫలితాన్ని పరిశుద్ధ పేతురు వాక్కుల్లో విందాం. " పితృపారంపరమైన మీ వ్యర్ధ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా, వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత, మీరు విమోచింపబడలేదు గాని, అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును నిష్కళంకమును అగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని, మీరురెగుదురు కదా! (1పేతురు 1:18,19). ఆరాధనార్హుడైన ఆ గొఱ్ఱెపిల్ల ఎవరో, మనం ప్రకటన గ్రంధంలో చూడవచ్చు, "వధింపబడిన గొఱ్ఱెపిల్ల శక్తియు, ఐశ్వర్యమును, జ్ఞానమును, బలమును, ఘనతయు, మహిమయు, స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో వారు చెప్పుచుండిరి (ప్రకటన 5:12). ఆయన తనకు తానే బల్యర్పణగా సమర్పించుకొనిన, ఆ గొఱ్ఱెపిల్ల ఎదుట, గొప్ప స్వరముతో అనేక ఆకాశ దూతలు, ఇరువది నాలుగు ప్రముఖులు కీర్తించిరి. వేదములు చదివితే మనం గొఱ్ఱెపిల్ల బలియార్పణల సాహిత్యంలో ఈమతచారం సామాన్యంగా చూడవచ్చు. గొఱ్ఱెపిల్లే అతి ముఖ్యమైన యజ్ఞ నైవేద్యం అయింది.

**ఆయనే తనను అర్పించుకున్నాడు**

యేసు దేశద్రోహి, జాతి విద్రోహి, ధర్మశాస్త్రాం విరోధి, దైవ

దూషకుడు అని. తీర్పు చెప్పించారు. ఈ నేరరోపణకు తగిన శిక్ష కూడా తీర్మానించారు. ఆయనను బంధించడానికి భటులు చాటుమాటుగా ప్రయత్నించారు. శిష్యుల్లో ఒకడైన ఇస్కరియోతు యూదా ప్రభువును ముద్దాడి ఆనవాలు చూపుతాడు.

యేసుని చెరగొని సిలువలో చిత్రవధ చేసి చంపేశారు. ఇదంతా బైబిల్లో ఉంది. క్రమం ప్రకారమే జరిగింది. ఇందులో, యేసు తనని తాను అర్పించుకున్నాడనడం, మరోక సమయం "నేను భూమిమీద నుండి పైకెత్తబడినప్పుడు అందరిని, నా వద్దకు ఆకర్షించుకొందును" అని యేసు పలికిన మాటలు యోహాను 12.32లో ఉన్నాయి. అలాగే 33వ వచనం చూస్తే యేసు యే విధముగా మరణము పొందవలెనో సూచిస్తూ ఈ మాటలు పలికాడని చెప్పబడి ఉంది. తన స్వయం సమర్పణార్ధాన్ని వివరించేందుకు యేసు వారితో అలంకార యుతంగా మాట్లాడుతూ "పరలోకము నుండి దిగి వచ్చిన జీవహారమును నేనే. ఈ ఆహారమును భుజించిన వాడు ఎల్లప్పుడు జీవిస్తాడు. నేనిచ్చు ఆహారము లోకంలో జీవార్ధమైన శరీర బలి అర్పణే" అన్నాడు. ఇంకా యేసు "నా గొఱ్ఱెల కొరకు ప్రాణమును అర్పించే, మంచి కాపరిని నేనేనని, నా గొఱ్ఱెలు, నేను పరస్పర పరిచితులమని" తెల్పాడు. అనేక విధాలుగా యేసు సమర్పణా భావాన్ని వివరించాడు. క్రీస్తు యొక్క సమర్పణలో ప్రేమ, ఆత్మ త్యాగం, ఒప్పందం రుధిర ప్రోక్షణం, జ్వలనం ఇమిడి ఉన్నాయి. నిశ్చయంగా ప్రపంచం ముందెన్నడూ ఎరుగని ప్రేమ యొక్క మూర్తి మత్వం అది.

యెరుషలేములో యేసు చేదు ద్రవ్యాన్ని త్రాగడానికి తీర్మానించడానికి మునుపు, తన శిష్యులతో "వినండి మానవ పుత్రుణ్ణి గురించి ప్రవక్తలు వ్రాసినవన్నీ నెఱవేరుతాయి. యూదేతర ప్రజల చేతికి అయనను పట్టివ్వడం జరుగుతుంది. ఆయన వేళాకోళానికి, అవమానానికి, గురిఅవుతాడు. వారాయన మీద ఉమ్మి వేస్తారు. ఆయనను కొరడా దెబ్బలు కొడతారు, చంపుతారు. మూడో రోజున ఆయన మళ్ళీ సజీవంగా లేస్తాడు అని తెల్పాడు" (లూకా 18:31-33). 'విచిత్రంగా (చోద్యంగా) ఉంది గదా' అని అనే వారు కోకొల్లలుగా ఉన్నారు. మరి వారికి సమాధానం ఇవ్వడమే బైబిల్ లేఖనాల విధ్యుక్త ధర్మం.

ప్రభువైన యేసు క్రీస్తు ప్రబోధం యొక్క ప్రధాన విషయం, దేవుని రాజ్య సంస్థాపన, ఈ సందర్భంలో దేవుని రాజ్యం వెంటనే వస్తుందని (లూకా 19:11) ఆనాటి ప్రజలు భావించారు. కాని యేసు యొక్క ప్రాణార్పణం, ఓ సిలువ యజ్ఞంగా నెఱవేరితేనే మానవుల మధ్య దేవుని రాజ్యం నెలకొంటుందని, యేసే వ్యక్తం చేశాడు. ఆరంభం నుండి యేసు, యెరూషలేమునకు వెళ్ళి, పెద్దలు, ప్రధాన యాజకులు శాస్త్రుల చేత హింసలు పొంది, చంపబడి మూడో దినమున మృత్యుంజయుడై లేచుట అగత్యమని శిష్యులతో అన్నాడు". (మత్తయి 16:21) యేసు మరో చోట 'మానవాళికి, తండ్రియైన దేవునికి పరిచర్య చేయడానికి సకల జనుల విమోచన క్రయ ధనముగా తన ప్రాణములు అర్పించడానికి మనుష్య కుమారుడు వచ్చాడని' తెల్పాడు. (మత్తయి 20:28). యోహాను 3:14లో "విశ్వసించు ప్రతివాడు నశింపక, ఆయన ద్వారా నిత్యజీవం పొందునట్లు మనుష్య కుమారుడైన యేసు, ఎత్తబడవలెను" అని పేర్కొనబడింది. దీని నుండి మనుష్య కుమారుడు(పురుష) తన స్వయం ప్రాణార్పణమును గుఱించి తెలిసిన వాడై, ముందుగా ప్రవచించాడు.

### హోసన్న నామం యొక్క ప్రత్యేకత

యేసు యెరూషలేములో ప్రవేశించే సంధర్భంలో దేవుని రాజ్యం తక్షణమే వస్తుందని ప్రజలు భావించారు. (లూకా 19:11) వచ్చుచున్న యేసును చూస్తూ, హోసన్నా జయం జయం. ప్రభువు పేరిట వచ్చు వాడు స్తుతింపబడును గాక అంటూ కేకలు వేశారు. (యోహాను 12:13) వారు హోసన్నా అంటూ కీర్తనలతో శ్లాఘించారు. హోసన్నా అంటే హెబ్రీ భాషలో 'రక్షకుడు' అని అర్థం. లోక రక్షకుని ఈ స్వాగత గీతం ఎంతగానో అనువర్తిస్తుంది. దేవుని విమోచన కార్యక్రమంలో, యేసు ప్రజల పాపం నుండి రక్షించడానికి హోసన్నా అనే నామం ఒక్కటే, మానవాళికి శరణ్యం. ఈ విషయం (మత్తయి 1:21)లో "ఆమెకు కుమారుడు జన్మిస్తాడు. ఆయన తన ప్రజలను, వారి పాపము నుండి విడిపించి రక్షిస్తాడు. గనుక అయనకు యేసు (హోసన్నా) అను పేరు పెట్టాలి" అని దైవాజ్ఞ వివరిస్తుంది. జెకర్యా 9:9లో" భయపడకు సీయోను కుమారీ! అధికంగా సంతోషించు, మీ రాజు మీ వద్దకు గాడిద పిల్లపై ఎక్కి వస్తున్నాడు అని" తెల్పాడు. మొదట యేసు శిష్యులకు, ఇది బోధ పడలేదు కాని, వారు ఆయన మహిమ స్థితిని పొందుట చూచి, ఆయనను గుఱించిన లేఖనములు నిజమని విశ్వసించారు.

# అత్యంత ప్రియమైన అమ్మ

## (దేవుని బలిష్టమైన చేతిలో దీనపాత్ర కీ.శే. శ్రీమతి వై.యస్. జయమ్మ)

1997వ సంవత్సరంలో నా తమ్ముడు రాజారెడ్డి గుండె చికిత్సకు ముందు నేను క్రీస్తును గురించి స్పష్టంగా అతనితో మాట్లాడాను. యేసు మన పాపముల నిమిత్తం ఏ విధంగా మరణించాడో, మనకు రక్షణ ఏవిధంగా వస్తుందో అనే విషయాలు చెప్పాను. శస్త్ర చికిత్సకు ముందే నా తమ్ముడు రక్షణ పొందాడు, క్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించాడు. అతడు తన పాపాలను ఒప్పుకున్నాడు, తన భార్యను కూడా క్షమాపణ అడిగాడు. తరువాత భార్యభర్తలు ఇద్దరి మధ్య పరిపూర్ణ సమాధానం కనుగొన్నాడు. తదుపరి, నేను జయమ్మను ఆమె భర్త గురించి అడిగినప్పుడు, తన భర్త పూర్తిగా మారిపోయాడని, దేవుని వాక్యం చదువుతున్నాడని, ఆలయానికి క్రమంగా వస్తున్నాడని చెప్పింది. ఆమె ఏంతో సంతోషంతో ఆ సాక్ష్యం చెప్పింది.

మా తల్లిదండ్రులకు మేము ఐదుగురు కుమారులం. శ్రీమతి జయమ్మ మిగిలిన తోడికోడళ్ళందరికీ ఆదర్శంగా జీవించింది. ఆమె దేవుని పట్ల ఎంతో విధేయత కలిగి జీవించింది. ఇందు నిమిత్తం నేను దేవుని స్తుతిస్తున్నాను. నా తమ్ముడు శ్రీరాజారెడ్డి, ఆయన భార్య శ్రీమతి జయమ్మతో నేను సర్వశక్తుడైన దేవుని సన్నిధిలో వుండబోతానని సంతోషిస్తున్నాను. దేవుని పిలుపు కొరకు నేను ఎదురు చుస్తున్నాను.

**శ్రీమతి రాజమ్మ డేవిడ్**

(శ్రీమతి జయమ్మకు మరదలు)

శ్రీమతి జయమ్మ నా అన్న భార్య కాబట్టి, వదిన అని పిలవడం కంటె నా ప్రాణస్నేహితురాలు అని పిలవడం నేను ఇష్టపడతాను. ఆమె పసిప్రాయంలో వుండగానే ఆమె తండ్రి మరణించాడు. జయమ్మ తల్లి మా నాన్న చిన్నాన్న కుమార్తె. భర్తను కొల్పోయిన మా మేనత్తను, ఆమె కుమార్తెను మా తండ్రి మా ఇంటికి తీసుకొని వచ్చాడు. జయమ్మ తెలివైన బాలిక. చదువు పట్ల ఆసక్తి వుండి కష్టపడి చదివే విద్యార్థి. మద్రాసులోని (చెన్నై) బెంటిక్ ఉన్నత పాటశాలలో మేమిద్దరం కలసి చదువుకున్నాం. ఆమె 10వ తరగతి ముగించిన వెంటనే ఆమెకు వివాహమైంది. తరువాత ఆమె పులివెందులలో వున్న బోర్డు ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్.ఎల్.సి. చదివి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. ఆమె తల్లి మరియమ్మ జయమ్మను యింకా పై చదువు చదివించాలని ఆశించింది గాని 1947వ సంవత్సరం జూన్ 3వ తేదిన ఆమెకు కుమారుడు జన్మించుట వలన చదువుకు స్వస్తి చెప్పవలసి వచ్చింది.

1953వ సంవత్సరంలో నాకు వివాహమైంది. జయమ్మ ఎల్లప్పుడు నాతో స్నేహంగా, సహాయకారిగా ఉండేది. నేను ప్రసవించిన రెండుసార్లు ఆమె నా దగ్గర ఉండి నాకు పరిచర్య చేసింది. నన్ను, నా పిల్లలను ఆమె ఎంతో బాగా చూసుకుంది. నా భర్త శ్రీ యేసుదాసు డేవిడ్ విజయవాడలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ పిన్సిపాల్‌గా 1960–1970 వరకు పని చేసారు. ఆయనకు ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చి మరణించారు. ఆయన మరణించడం వలన నేను అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పని చేసాను. తరువాత జమ్మలమడుగులోని కెంబెల్ ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పని చేసాను. మాకు అవకాశం దొరికినప్పుడల్లా శ్రీమతి జయమ్మ మరియు నేను కలసి ప్రార్ధన చేసుకునేవారము. శ్రీమతి జయమ్మ దేవుని యందు భయభక్తులుగల స్త్రీ. ఆమె అనుదినం బైబిల్ చదివేది. అవసరతలో వున్న వారికి సహాయం చేసేది. ఆమె ఎంతో సహనంగల స్త్రీ. తన పిల్లలందరికీ దేవుని విధేయులై వుండుటకు తర్ఫీదు యిచ్చింది. ఆమె భార్యగా, తల్లిగా తన పాత్రను శ్రేష్ఠంగా నెరవేర్చింది. మా అన్న చంపబడినప్పుడు, మేమిద్దరం ఆ సంఘటన స్థలానికి వెళ్ళాం. అప్పుడు ఆమె ఎంతో నిబ్బరంతో వుంది. తన గురించి ఇతరులు కలత చెందడం ఆమెకు ఇష్టం ఉండేది కాదు. ఆమె దేవుని నడిపింపుకు విధేయత చూపింది. ఆమె ఎంతో విధేయురాలైన స్త్రీ. ఆమె విధవరాలైనప్పుడు ఏ హిందూ ఆచారాలు ఆచరించలేదు. తన భర్తను చంపిన వారి మీద పగ తీర్చుకోవాలని ఆమె ఎన్నడు కోరలేదు. ప్రతి విషయం కొరకు ఆమె దేవుని మీద ఆధారపడింది.

ఒకరోజు ఆమె స్నానాల గదిలో పడిపోయి, చాలా గంటలు స్పృహ కోల్పోయిన స్థితిలో ఉంది. అప్పుడు శస్త్రచికిత్స

నిమిత్తం ఆమెను ఢిల్లీకి తీసుకొని వెళ్ళారు. ఢిల్లీలో ఆమె ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఆమెను చూసుకోనుటకు అవకాశం నాకు దక్కింది. మరల పది సంవత్సరాల తరువాత అదే రకమైన కష్టం ఆమెకి వచ్చింది. ఈసారి హైదరాబాదులోని అపోలో అసుపత్రిలో. ఆమె బాగుపడలేదు. తరువాత దేవుడు తన సన్నిధికి తీసుకున్నాడు. ఆమె మరణానికి రెండు నెలలకు ముందు, ఇంటికి రంగులు వేస్తున్నప్పుడు ఆమె కొంత అనారోగ్యానికి లోనైంది. అప్పుడు నేను ఆమెను నా ఇంటికి తీసుకుని వెళ్ళాను. అక్కడ నాలుగైదు రోజులు ఆమెను పరామర్శించుటకు నాకు అవకాశం దొరికింది. 2006 జనవరి 15వ తేదీన నాకు ఫోన్ చేసి "నేను స్నానానికి వెళ్తున్నాను, బాలికల జూనియర్ కళాశాలలో జరిగే సమాజ బైబిలు పఠనకు (సి.బి.యస్.) వెళ్దాం నీవు కూడా సిద్దపడు" అని చెప్పింది. నేను ఆమె స్వరం చివరి సారిగా వినడం అదే. తరువాత ఆమె స్నానాల గదిలో పడిపోయిందని, స్పృహ కోల్పోయిందని నేను విన్నాను. హైదరాబాదు అపోలో ఆసుపత్రిలో పది రోజుల తరువాత దేవుడు ఆమెను తన సన్నిధికి పిలుచుకున్నాడు.

ఆమె ఆసుపత్రిలో ఉన్నప్పుడు. ఆమె పక్షంగా ప్రతిరోజు ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రస్తుతం ఆమె దేవుని సన్నిధిలో ఉంది. ఆక్కడ ఆమె ప్రియులు, బంధువుల కొరకు విజ్ఞాపన చేస్తూవుంది. ఆమె ఈలోకంలో జీవించినంత కాలం ఎప్పుడు కూడా తన జీవన శైలి మార్చుకోలేదు. ప్రతి విషయాన్ని మరియు ప్రతి పరిస్థితిని సాధ్యమైనంత వరకు యధార్థంగా వుంచగలిగింది.

**శ్రీమతి ఎస్.కమలమ్మ**

(శ్రీమతి జయమ్మకు చిన్న మరదలు)

మా నాల్గవ అన్న స్వర్గీయ శ్రీ వై.ఎస్.రాజారెడ్డిని జయమ్మ వివాహం చేసుకొనకముందే ఆమె నాకు తెలుసు. ఆమె మా మేనత్త ఏకైక కుమార్తె. మద్రాసులోని బెంటిక్ బాలికల ఉన్నత పాఠశాలలో మా మూడవ అక్కతో కలిసి పదవ తరగతి వరకు చదివింది. మా అన్నను వివాహం చేసుకుంది. పులివెందులలోని ఉన్నత పాఠశాలలో 11వ తరగతి చదివి, వందమంది విద్యార్థుల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. ఆమె ఇంకా చదువుకోవాలని ఆశించింది గాని అప్పుడు ఆమెకు మొదటి కుమారుడు జన్మించుట వలన చదువు కొనసాగించలేక పోయింది. ఆ కుమారునికి జార్జిరెడ్డి అని పేరు పెట్టారు. మాది పెద్ద ఉమ్మడి కుటుంబం కాబట్టి ఎన్నో పనులు ఉండేవి. అందుచేత ఆమె పై చదువులకు ఇతర స్థలానికి వెళ్ళలేకపోయింది. ఆమెకు ఇంగ్లీషు మరియు లెక్కలు యిష్టమైన పాఠాలు. తరువాత అవి ఆమెకు అనుదిన కార్యాకలాపాల్లో సహాయపడినాయి. తన భర్త అక్క చెల్లెల్లమైన మాకందరికీ మంచి ఉన్నత చదువులు ఉన్నాయని ఆమె ఎన్నడు ఆసూయపడలేదు. ఆమె మమ్ములను గౌరవించేది. మాతో ఎల్లప్పుడు స్నేహంగా, సంతోషంగా ఉండేది. ఆమెను నా అక్కలతో సమానంగా భావించి నేను ఆమెను జయక్క అని పిలిచే దానను గాని ఆమెను వదినా అని పిలువలేదు.

"ఆయనను ప్రేమించువారు బలముతో ఉదయించు సూర్యునివలె నుందురు అని పాడిరి" న్యాయా. 5:31. ప్రేమ, విధేయత, నమ్మకం, కష్టించి పనిచేసే స్వభావం, మర్యాద, దయ, గ్రహింపు, పరిశీలన, సంభాషణలో గౌరవమర్యాదలు ఎల్లప్పుడు శ్రీమతి జయమ్మలో కనిపించే గుణలక్షణాలు. ప్రార్థన, భక్తి జీవితం ఆమె సొంతం. ఆమె ఎన్నడూ ఖరీదైన, ఆకర్షణీయమైన వస్త్రాలతోనూ, నగలతోనూ అలంకరించు కొనేది కాదు. విలాసవంతంగా జీవించాలని ఆమె ఎన్నడూ కోరలేదు. ఆమె నిరాడంబరతయే ఆమెకు అలంకరణ. ఆమె నమ్రత కలిగిన స్త్రీ మూర్తి. మా కుటుంబానికి ఆమె ఆశీర్వాదకరం.

ఆమె దైవోపదేశం ఎంతో ప్రశాంతంగా, దయతో, మర్యాదగా సాగిపోయేది. ఆమె సంభాషణ సందర్భాను సారంగా ఉండేది. ఆమె దేవుని బలిష్ఠమైన చేతుల క్రింద దీనురాలై ఉంది కాబట్టి ఆయన తగిన కాలమందు ఆమెను హెచ్చించాడు. ఇతురుల పట్ల ఆమె దీన మనసు కలిగి ఉండేది. "ఆయన ఎక్కువ కృప నిచ్చును అందుచేత దేవుడు అహంకారు లను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును" యాకోబు 4:6 "నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై, బహు బలముగలదై యుండును." అని లేఖనము చెప్పుచున్నది (యాకోబు 5:16).

"జ్ఞానము కలిగి తన నోరు తెరచును. కృపగల ఉపదేశము ఆమె బోధించును" సామెతలు 31:26.

(సశేషం)

# మదర్ తెరీసా

ఆది క్రైస్తవ సంఘం పాదులు చేసుకొనే రోజులు గుర్తుకు రాకమానవు. పెంతెకోస్తు పండుగనాడు యేసు శిష్యులు, విశ్వాసులూ అంతా మేడగదిలో వున్నారు. అకస్మాత్తుగా ఆకాశం నుండి హోరుగాలులవంటి శబ్దం వినిపించింది. ఆ ఇల్లంతా దద్దరిల్లిపోయింది. అగ్నిజ్వాలల్లాగా పరిశుద్ధాత్మ వాళ్ళను ఆవరించింది. దాంతో ఆ శిష్యులంతా మహాశక్తి సంపన్నులై నానా భాషలూ మాట్లాడుతూ, ఏ జంకూ గొంకూ లేకుండా వీధుల్లోకి వెళ్ళి యేసుక్రీస్తును గురించి శుభవార్తను లోకానికి అందించారు. యెరూషలేములో పాదులు చేసుకొన్న నిజమైన ద్రాక్షవల్లి రెమ్మలు గోడ మీదుగా ప్రాకి భూదిగంతాల వరకు వ్యాపించాయి (ఆది. 49:22). క్రీస్తు సిలువను తను భుజం మీద వేసుకుని ఒంటరిగా లోకంలో ప్రకాశించిన మదర్ తెరీసా ఆ 'నిజమైన ద్రాక్షవల్లి' కొమ్మల్లో ఒక రెమ్మ. పెంతెకోస్తు అనుభవాన్ని చవిచూపిన ఫలించెడి కొమ్మ (యోహాను 15వ అధ్యాయం).

మదర్ తెరీసా సేవ నలుదిశలా వ్యాపించింది. ఆమె, ఆమె సేవికలు చేస్తున్న గణనీయమైన సేవకు అప్పుడపుడే తగిన గుర్తింపు రావడం మొదలైంది. ఆమె సేవలు బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి.సి.రాయ్, భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూలాంటి మహానాయకుల దృష్టిలోకి వచ్చింది. డాక్టర్ బి.సి.రాయ్ మహా నాయకుడు. బెంగాల్ ముఖ్యమంత్రిగా ఎక్కువకాలం పని చేసిన వారిలో అతడు ప్రముఖుడు. రాజకీయాలలో తలమునకవుతూనే డాక్టర్ రాయ్ ప్రతిరోజూ ఉదయాన్నే ఒక గంటసేపు ఉచితంగా రోగుల్ని పరీక్షిస్తూ తన వృత్తి ధర్మాన్ని నిలబెట్టుకొనే వాడు. మదర్ తెరీసా ఒకటి రెండుసార్లు డాక్టర్ బి.సి.రాయ్ దగ్గరకు వెళ్ళింది. అయితే ఏ మందుకోసమో, సలహా కోసమో వెళ్ళలేదు. కలకత్తా మహానగరంలో వందలకొద్దీ వున్న మురికివాడల్లో జీవించే వాళ్ళ కష్టాలు వివరించడానికి వెళ్ళింది. పంపుల్లో నీళ్ళు సరిగ్గా రావడంలేదనో, కరెంట్ దీపాలు వెలగటం లేదనో, ఆస్పత్రుల్లో పేదవాళ్ళను సరిగా చూడటం లేదనో విన్నవించుకోడానికి వెళ్ళేది. ముందుగా, ఎవరో పాపం చాలా దయగల తల్లి అనుకున్నాడు డాక్టర్ రాయ్. కాని రాను రాను ఆమె ఉద్దేశాలను, పేదల పట్ల ఆమెకున్న జాలి, దయను గమనించాక ఆమె చేస్తున్న సేవను స్వయంగా చూసి అక్కడున్న వాళ్ళు ఆమె గురించి చెప్పిందంతా విని ఆమెను మహాత్మురాలిగా భావించాడు. ఆనాటి నుండీ మదర్ తెరీసాకు అతని దగ్గర ప్రత్యేకమైన స్థానం ఏర్పడింది.

డాక్టర్ బి.సి.రాయ్ తన 80వ జన్మదినాన ఆఫీసుకు వెళ్ళాడు. వార్తాపత్రికల ప్రతినిధులు ఆయనను కొన్ని ప్రశ్నలు అడిగి ఒక ముఖ్యమైన ప్రశ్న 'ఎనభై ఏళ్ళు నిండినా మీరింకా ముఖ్యమంత్రిగా ఉండటం చాలా గొప్ప సంగతి. ఈనాడు మీరు ఎవరిని తలచుకున్నారు?' అని ప్రశ్నించారు. డాక్టర్ రాయ్‌కి మహాత్మాగాంధీతో స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపించిన అనుభవం వుంది. జవహర్లాల్ నెహ్రూతో అత్యంత సన్నిహితంగా మెలిగిన చనువూ వుంది. ఆ యిద్దరిలో ఎవరి పేరు చెబుతాడో అని ఎదురుచూస్తున్నారు. 'మెట్లెక్కి ఆఫీసుకు వచ్చేటప్పుడు నేను మదర్ తెరీసాను జ్ఞాపకం చేసుకున్నాను. పేదవాళ్ళ క్షేమంకోరి ఆమె చేస్తున్న సేవ అమోఘం' అని డాక్టర్ రాయ్ జవాబిచ్చాడు. ఉదయాన్నే వార్తాపత్రికల్లో మదర్ తెరీసా పేరు, డాక్టర్ రాయ్ ఆమెను గురించి చెప్పిన మాటలు పెద్ద అక్షరాల్లో వెలిశాయి.

దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుని స్వరూపమందు సృజించెను. స్త్రీగాను, పురుషునిగాను వారిని సృజించెను (ఆదికాండం 1:28). దేవుని స్వరూపమందు జన్మించిన మానవులు ఎందరో అభాగ్యులుగా దిక్కులేని చావుకు గురవుతూ కలకత్తా వీధుల్లో కనిపించడం మదర్ తెరీసాను బాధకు గురిచేసింది. మదర్ తెరీసా కలకత్తాలో సంచరిస్తూ వున్నారు. ఒక యిల్లూ, వాకిలీ లేకుండా వీధుల్లో వున్న వాళ్ళని చూశారు. కొన్ని కుటుంబాలు వృధాగా పడివున్న చెత్తా చెదారంతో యేదో తలదాచుకునేందుకు నిర్మించుకున్నారు. కొంతమంది పాత గుడ్డలతోను, రెల్లుతోను కప్పులు వేసుకున్నారు. చాలామందికి ఆ అదృష్టమూ లేదు. గుళ్ళ బయట బిక్షమెత్తుకుంటూ, ట్రాఫిక్ కూడళ్ళలో అడుక్కుంటూ బ్రతుకుతున్నారు. రాత్రిపూట రోడ్డుపైనే నిద్రపోయేవారు. సరైన తిండి లేకపోవడంతో రకరకాల జబ్బులకు లోనయ్యేవాళ్ళు.

జబ్బు ముదిరిన ఆ దశలో వాళ్ళకి ఏమీ చెయ్యలేని పరిస్థితి. దాంతో ఎక్కడ వున్నవాళ్ళు అక్కడే దారిప్రక్కన తనువు చాలించేవాళ్ళు. మున్సిపాలిటీ వాళ్ళకు కబురు తెలిస్తే శవాన్ని తీసుకుపోయే వాళ్ళు. పేరు, వయస్సు, మతం ఏమీ తెలియదు. చనిపోయినట్లు ఒక రిజిష్టరులో రాసేవారు.

ఒకరోజు మదర్ తెరీసా, తోడుగా వున్న సిస్టర్ కాంప్‌బెల్ హాస్పిటల్ దగ్గర ఒక నడివయస్కురాలు స్పృహ లేకుండా పడివుండటం చూశారు. ఆమె ముఖంపై చీమలు పట్టి, ఎముకలు కొరుక్కు తిన్నట్లుంది. ఆమెను ఎత్తుకుని హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు. హాస్పిటల్ వారు చేర్చుకోలేదు. పడకలు ఖాళీ లేవు, చెయ్యగలిందేమీ లేదన్నారు. మదర్ తెరీసా వత్తిడికి తలొగ్గి ఆమెను చేర్చుకున్నారు. తర్వాత కొన్ని గంటలకే ఆమె చనిపోయింది. చనిపోయే వాళ్ళకు ఒక హోమ్ స్థాపించాలని మదర్ తెరీసాకు తోచింది. తనే వాళ్ళ సంరక్షణ చూడాలని నిశ్చయించుకుంది. మోటీజిల్‌లో స్కూలు కొరకు రెండు గదులు అద్దెకు తీసుకున్నారు. దానిలో ఒక గది అవసాన దశలో వున్నవాళ్ళకు హోమ్‌గా మార్చింది. అక్కడ హాస్పిటల్లో చేర్చని వాళ్ళను వుంచేవాళ్ళు. ఆ గది ఎనిమిది చదరపు అడుగు లుంటుంది. ముగ్గురు మనుష్యులను నేలపై వుంచవచ్చు. చికిత్సలు చేయడానికి మదర్ తెరీసాకు స్థలము వుండేది కాదు. ఒకరోజు రాత్రి ఒక మనిషి చనిపోయాడు. ఆ మర్నాడు ప్రొద్దున్న మిగిలిన వాళ్ళు పారిపోయారు. మదర్ తెరీసా బెదరలేదు. మున్సిపాలిటీకి వెళ్ళింది. అక్కడ చీఫ్ ప్రభుత్వం చేయాల్సిన పని ఆమె నెత్తిన వేసుకుంటుందని గ్రహించిన డాక్టర్ అహ్మద్ మదర్ తెరీసాను కాళీఘాట్ ప్రఖ్యాత దేవాలయం దగ్గరకు తీసుకెళ్ళాడు. గుడికి ఆనుకుని రెండు హాల్స్ వున్నాయి వాటిని చూపించాడు. ఎప్పుడో కొన్నేళ్ళ క్రితం ఒక దాత భక్తులకోసం వాటిని కట్టించాడు రాత్రిపూట భక్తులు, యాత్రికులు తలదాచుకోవచ్చని. అవి నిరుపయోగంగా వాడకుండా వున్నాయి. కాని కొందరు తాగుబోతులు, జూదగాళ్ళు వాడుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు వారిని తరిమేకంటే, మదర్ తెరీసాకు అప్పగిస్తే రెండు పనులు అవుతాయని డాక్టర్ అహ్మద్ ఆలోచించారు. నూటయాభై పడకలతో చనిపోయే వాళ్ళను అక్కడ వుంచేంత వసతి వుంది. మదర్ తెరీసా వెంటనే ఒప్పుకుని నాలుగు రోజులు శ్రమించి ఆ ప్రాంతమంతా శుభ్రం చేశారు.

1958 ఆగష్టు 22 మదర్ తెరీసా 'నిర్మల్ హృదయ్' ప్రారంభించారు. ప్రభువుకు కృతజ్ఞతలు చెల్లించి చనిపోవటానికి సిద్ధంగా వున్న వాళ్ళకు ఆశ్రయం కల్పించుట మొదలుపెట్టింది. హిందూ దేవాలయం ప్రక్కనే అవసానదశలో వున్న వాళ్ళు అక్కడకు చనిపోవడంకోసం వెళ్ళటం జనానికి నచ్చలేదు. తనువు చాలించిన వాళ్ళకు క్రిస్టియన్ పద్ధతిలో అంతిమ సంస్కారాలు జరుగుతున్నాయని, క్రిస్టియన్లని ఖననం చేస్తున్నారని వదంతులు వ్యాపించాయి. డాక్టర్ అహ్మద్, మరో పోలీసాఫీసరు స్వయంగా పరిస్థితి ఏమిటో చూద్దామని వెళ్ళారు. నిర్మల్ హృదయ్‌లోకి అడుగు పెడుతూనే మదర్ తెరీసా కనిపించారు. మదర్ తెరీసా ఒక మనిషి యొక్క పుండును శుభ్రం చేస్తున్నారు. ఆ పుండు ఎంత దుర్వాసన కొడుతుందంటే ఆ గదిలో అడుగు పెట్టాలంటే భరించలేని దుర్వాసన. ఆ మనిషి పుండు శుభ్రం చేసి ఆ రోగితో అంటున్న మాటలు వాళ్ళకి వినిపిస్తున్నాయి. 'నీ మతం ఏమిటో మరి. ఆ మత ప్రార్థనలే చేసుకో. నాకు తెలిసిన ప్రార్ధన నేను చేస్తాను. యిద్దరం కలిసి ఈ ప్రార్ధన చేద్దాం. దేవునికి ప్రీతి పాత్రం అవుతుంది' అంటున్నారు మదర్ తెరీసా. మదర్ ఆఫీసర్లను చూసి, తాము చేస్తున్న పని ఏమిటో వాళ్ళకు చూపించ బోయారు. పోలీసాఫీసరు కళ్ళనిండా నీళ్ళు నిండుకున్నాయి. అవసరంలేదు మదర్ అన్నాడు. బయట జనం గుంపుగా వున్నారు. వాళ్ళకేసి తిరిగి 'సరే మీ తల్లులు,చెళ్ళెల్లు ఈ పని చెయ్యడానికి ఒప్పిస్తే మదర్‌ని యిక్కడ నుండి నేను పంపేస్తాను. అంత పని చేయడం మన వల్ల కాదు. ఆమె ఒక సెయింట్ గనుక చేస్తుంది' అన్నారు. ఆఫీసర్లు ఇలా జోక్యం చేసుకున్నా కూడా, కాళీమాత గుడిపూజార్లు ఆమెను అక్కడ నుండి పంపించాలని ప్రయత్నిస్తూనే వున్నారు. కాళీమాత దేవాలయం పరిసరాల్ని ఒక క్రైస్తవ మత మిషనరీకి ధారాదత్తం చేయడం బ్రాహ్మణ పురోహితులకు తల తిరిగి పోయినట్లు వుంది. ఈ ఏర్పాటును తప్పించాలని చాలాసార్లు మున్సిపాలిటీకి అర్జీలు పెట్టారు. అంతలో ఒకరోజున ఒక వింత సంఘటన జరిగింది. ఒక యువ పురోహితుడు రక్తం కక్కుకున్నాడు. నిండా ముప్పయ్యేళ్ళనా వుండవు. అతనికి క్షయ. బాగా ముదిరిన దశలో ఉంది. అలా ముదిరిపోయిన కేసుల్ని యే ఆసుపత్రిలోను చేర్చుకోరు. శారీరకంగా, మానసికంగా జబ్బుపడ్డ ఆ పురోహితుడ్ని ఆఖరుకు నిర్మల్ హృదయ్‌కి తీసుకువచ్చారు. మదర్ తెరీసా అతనికోసం ప్రత్యేక స్థలం కేటాయించి చికిత్స మొదలుపెట్టారు. అతనికి కోపం, అవమానం రెండూ కలిగాయి. కాని రోజులు గడిచేకొద్దీ ఆ పరిస్థితికి సర్దుకుపోయాడు.

# విశ్వాసంలో ఓ మెట్టు



ఆ సాయంకాలం హాస్పిటల్ గుమస్తా సామ్యేలు ఇంటికి వచ్చాడు. ఇంతకుముందు ఎన్నడూ ఇంటికి రాని గుమస్తా రామ్మూర్తిగారిని చూసి సామ్యేలు ఆశ్చర్యపోయాడు. రామ్మూర్తి గారు సామ్యేలు యోగక్షేమాలుతో పలకరించి హాస్పిటల్లో వున్న కొన్ని చిక్కులు, సమస్యలు ప్రస్తావించారు. అప్పుడు అర్థమయ్యింది చీఫ్ ఆడిటర్ జయరావుగారితో తనకు ఉన్న పరిచయమే వీరి రాకకు కారణమని. "మీరేమి కలత చెందా ల్సిన అవసరం లేదు సార్, మన డాక్టరుగారి దైవభక్తిని గురించి, మీ మంచితనమును గురించి చెప్పాను. అంతేకాక జయరావుగారు విశ్వాసి, మంచివాడు. ఆయన మన దగ్గర నుండి ఏమీ కోరడు. ఒకవేళ మీరేదైనా ఆయనను న్యాయబద్ధం కాని విధంగా కనిపిస్తేనే ఆయనకు ఇష్టం వుండదు" అని చెప్పాడు.

మరునాటి మధ్యాహ్నం సామ్యేలును ఆఫీసుకు పిలిపించి చాలాకాలంగా రావలసిన టి.ఎ. బిల్లు తాలూకు డబ్బును చెల్లించాడు రామ్మూర్తిగారు. తనకు రావలసిన ఆ డబ్బు విషయం సామ్యేలు ఏనాడో ఆశవదులుకున్నాడు. దేవుడు జయరావుగారిని పంపించినందువలన సునాయాసంగా తన డబ్బు వచ్చింది.

నెల రోజుల తర్వాత రాత్రి పది గంటలకు పట్టణంలో లారి ప్రమాదంలో ఒక యౌవనస్తుడు గాయపడ్డాడు. ఇంట్లో నిద్రిస్తున్న డాక్టరు ఒక నిమిషం ఆలస్యంగా వచ్చినందు వల్లనే ఆ యౌనస్తుడు చనిపోయాడని పట్టణంలో పలుకుబడి కలిగిన ఒకవర్గం వారు డాక్టరును అవమానకరంగా మాట్లాడారు.

సామ్యేలుకుగాని, ఆ పట్టణ వాసులకుగాని తెలుసు కొన్ని సంవత్సరాలుగా రాత్రనక, పగలనక విసుకు విరామం లేకుండా అలా ప్రజలకు వైద్యం అందించిన దైవచింతనగల డాక్టరు ఎవరూ లేరని. మనస్తాపం చెందిన డాక్టరుగారు ఆ ఊరు నుండి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్ళిపోయాడు. సామ్యేలుకు ఆయన డాక్టరేకాదు, తండ్రివంటి వాడు అని అనిపించింది. ఆయన ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వేరే ఊరు వెళ్ళినా అక్కడ ప్రజలు కూడ ఇక్కడి ప్రజల వంటివారే కదా! మానవులలో వుండే మొదటి సద్గుణము చేసిన మేలును మరచిపోవడమే కదా! కనుకనే మనం ఎవరికి ఏ మేలు చేసినా వెంటనే మరచిపోవాలి. వారు తిరిగి మనకు మేలు చెయ్యాలని కోరుకోకూడదు. మనం చేసే చెడ్డపనులన్నీ తీర్పు కొరకు ఎలా వేచియుంటాయో, మనం చేసిన మంచి పనులన్నీ కులమత జాతి బేధం లేకుండా, వేచి వుండకుండా ఈ లోకములోనే దేవుని ద్వారా నూరంతలుగా మంచిని మనకు అందిస్తాడు. ఆయన న్యాయాధిపతి.

సామ్యేలు తండ్రి కుటుంబము చాలా పెద్దది. పన్నెండు మంది అన్నదమ్ములు అక్కచెల్లెండ్రు. మరలా వారి వారి కుటుంబాలకు సంబంధినవారు, ఇంకా ఎందరో. కనిగిరి మొత్తానికి ఒకే ఒక వ్యక్తి భారతదేశంలో ప్రచురింపబడే అన్ని ముఖ్యమైన ఇంగ్లీషు మ్యాగజైన్లు తెప్పించి అమ్ముతుంటాడు. ఆ పట్టణం మొత్తంలో ఆ ఇంగ్లీషు మ్యాగజైన్లన్నీ కొని చదివేవాడు సామ్యేలు మాత్రమే.

ఒక మ్యాగజైనులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఒక స్కీము ద్వారా గవర్నమెంటు ఉద్యోగులకు మోటారు బైకులు కొనుక్కొనుటకు ఆర్థిక సహాయం అందిస్తున్నారని చదివాడు సామ్యేలు. గవర్నమెంటు డాక్టరు గారి దగ్గర అందుకు సంబంధించిన కాగితాలు తయారు చేయించి బ్యాంకులో ఒక స్కూటరు కొరకు పదిహేనువేల రూపాయలు ఆర్థిక సహాయం అప్పుగా నెలకు రెండువందలయాభై రూపాయలు చెల్లించే విధంగా సంప్రదించాడు. అన్ని పనులు పూర్తయ్యాక ఒంగోలులో నివసించే ఒక మరదలు కుమారుడు వచ్చి "పెదన్నాన్నా, స్టేట్ బ్యాంక్ ద్వారా ఒక బండి ఇప్పించవా?" అని అడిగాడు. "నేను స్కూటర్ కొరకు అన్నీ తయారు చేసుకున్నాను" అని చెప్పాడు సామ్యేలు. అతని తల్లి కూడా గవర్నమెంటులో పనిచేస్తుంది. ఒంగోలు నిండా బంధువులే. అలాంటప్పుడు దూరంగా వున్న తన దగ్గరకు ఎందుకొచ్చాడో అర్థంకాలేదు సామ్యేలుకు. అయినా అతని మీద వున్న ప్రేమ వల్లనో, లేక అతను బ్రతిమాడిన పద్ధతినిబట్టో, అతని మీద జాలి వల్లనో తను తీసుకోవలసిన స్కూటర్ కాగితాలు మార్చి మోటారు బైకు కొరకు డబ్బు తీసుకొని మోటారు సైకిల్ కొని అతనికిచ్చి పంపించాడు. అందువలన తన జీవితంలో

మోటారుబైక్ కొనే భాగ్యము పోగొట్టుకొని తన భార్యకు, ఇద్దరు పెద్ద మగపిల్లలకు దుఃఖము, కోపానికి కారకుడయ్యాడు. బ్యాంకుకు డబ్బు చెల్లించేది మరదలు కుమారుడైనా, తను సొంతగా బండి కొనుక్కునే అవకాశాన్ని పోగొట్టుకున్నాడు సామ్యేలు.

ఎనిమిది సంవత్సరాల క్రితం కనిగిరికి వచ్చిన సామ్యేలుకి కనిగిరి పట్టణం స్వగ్రామము కంటే స్వంతమైంది. హాస్పిటల్ ద్వారా పరిచయమైన వారు కాని, మెడికల్‌లో వున్న వివిధ గ్రామాల ఉద్యోగస్తులుగాని, నేతాజీ ప్రింటింగ్ ప్రెస్‌లో ఎక్కువ సమయం గడపటం ద్వారా రెడ్డిగారి బంధువర్గం, స్థానికి ఫ్యాన్సీ షాపులు, చిల్లర దుకాణాల యజమానులు, అన్నిటికంటే ముఖ్యంగా బి.ఎ.లో తన క్లాస్‌మేట్ అయిన ఇంకొల్లు సత్యన్నారాయణరెడ్డి సాంగత్యము కనిగిరి పట్టణాన్ని ప్రేమించటానికి కారణమైంది. అందువల్లనే 'నేను మరణిస్తే ఒంగోలులో కాక కనిగిరిలో భూస్థాపితం చెయ్యండి' అని తన డైరీలో వ్రాసుకున్నాడు.

1991 నవంబరు నెలలో సామ్యేలును మరలా ఒంగోలులోని క్రొత్త గవర్నమెంటు హాస్పిటల్‌కు డిప్యూటేషన్ మీద బదిలీ చేశారు. ఈసారి మనస్థాపం చెందిన సామ్యేలు కుటుంబమును, సామానులు మొత్తం తీసుకొని ఒంగోలు చేరాడు. మరలా కనిగిరికి కాని, మరేదైనా ఊరుగాని డిప్యూటేషన్ మీద మారిస్తే ఉద్యోగమే మానెయ్యాలని తన హృదయంలో నిర్ణయించుకున్నాడు.

ఒంగోలులో తన స్వంత ఆస్థానములోనే ఖాళీగా, పాడుపడిన ఒక ఇల్లులాంటి దాంట్లో కాపురం పెట్టాడు. చస్తే కనిగిరిలోనే చావాలనుకున్న సామ్యేలు ఇప్పుడు ఒంగోలు జిల్లా హాస్పిటల్లో పని చెయ్యటం ప్రారంభమైంది. కనిగిరిలో నలుగురుతో పనిచేసినవాడు ఇప్పుడు నాలుగు వందల మందిలో పనిచెయ్యాలి. డ్యూటీలు, నైట్ డ్యూటీలు, ఆఫ్ డ్యూటీ, ఆన్ డ్యూటీ, నైట్ ఆఫ్, డే ఆఫ్ ఇలా ఎన్నో నిబంధనలు.

మొదట్లో దేవుని మీద అలిగాడు. మానవ ప్రపంచంలో బ్రతకాలంటే నోరన్నా వుండాలి, నోట్లయినా ఉండాలి. మరి దేవుడెందుకు అనుకున్నాడు. దేవుని విషయం తెలియని వారు ఆయన ప్రేమను ఎరుగని వారు మొదటిగా నిందించేది దేవుడినే. పబ్లిక్‌గా దేవుని తిట్టే వారు, ప్రైవేటుగా కూడా తమ పై అధికారిని తిట్టటానికి భయపడతారు. దేవుని ఎరుగని వారికి చాలా చిన్న కష్టము కూడ కొండంతగా కనబడుతుంది. అయితే ఆయనను ఎరిగిన వారికి కొండంత కష్టమైనా దూదిపింజవలె కనబడుతుంది.

ఒకరోజు నైట్‌డ్యూటీ చేసిన సామ్యేలు ఉదయం ఏడున్నరకి ఇంటికి బయలుదేరుతుండగా క్లోపేట వాస్తవ్యురాలు సౌభాగ్యం అనే స్టాఫ్‌నర్స్ ఎదురొచ్చి "అన్నా ఉదయాన్నే ఏడుంబావుకి చర్చిలో మంచి వాక్యం చెప్తారు నువ్వు కూడా రాకూడదా!' అంది. సామ్యేలు ఆమె వైపు జాలిగా చూసి "ప్రతిరోజు కనిగిరిలో ఉదయాన్నే చర్చికి వెళ్తే సుఖంగా కనిగిరిలో వున్న నన్ను ఈ విధంగా ఒంగోలు రాకుండా ఆపేవాడా మీ దేవుడు?" అని అడిగాడు నవ్వుతూ. "అలా అనమాకన్నా" అని ఆమె దిగులుగా హాస్పిటల్లోకి వెళ్ళింది. సామ్యేలు ఇంటికెళ్ళాడు. దేవుని ఎరుగక పోవడమే అజ్ఞానం. ఆ అజ్ఞాని తను దేవునికంటే తెలివిగలవాడిని అనుకుంటాడు. ఒకప్పుడు దేవునిని విశ్వాసంతో వెంబడించిన వారైనా ఒక్కో మెట్టు క్రిందికి దిగటం ప్రారంభించే కొలది దేవునిని చూసే చూపు తగ్గిపోతుంది. ఒక్కో మెట్టు దేవుని వైపుగా ఎక్కే వారికి దేవుని సన్నిధి రోజు రోజుకు స్పష్టంగా కనబడుతుంది. దేవుని సన్నిధికి దగ్గరగా వచ్చే కొలది తనెంత అజ్ఞానో అర్థమవుతుంది.

చాలాకాలం తర్వాత ఒంగోలులో కలెక్టరుగా పనిచేసిన కరికాల వలవన్ అనే కలెక్టరుగారు టీ.వి.లో మాట్లాడుతూ ఒక కథ చెప్పారు – చైనా దేశంలో ఒక రాజుగారు తన ఆస్థానములో వున్న ఒక ఉద్యోగి యొక్క తెలివితేటలు, అతని జ్ఞానము గమనించి అతనికి ఎంతో గొప్ప జీతం ఏర్పాటు చేశాడు. ఇది చూసిన తోటి ఉద్యోగులు చాలా సణుగు కున్నారు. ఒకరోజు వారిలో కొందరు ఆ జ్ఞాని యొద్దకు వచ్చి 'రాజుగారు మీ జ్ఞానానికి వెలకట్టి ఇంత పెద్ద మొత్తంలో మీకు జీతమిస్తున్నారు ఇది న్యాయమా?' అని అడిగారు. అందుకు ఆ జ్ఞాని 'నా తెలివితేటలకు, నా జ్ఞానానికి రాజుగారు నాకిచ్చే ప్రతిఫలము సబబే. కాని నా అజ్ఞానానికి రాజుగారు వెల కట్టాలంటే ఆయన దగ్గరున్న ధనమంతా సరిపోదు' అన్నాడు.

ఇది గుర్తించేదెవరు? సౌభాగ్యం స్టాఫ్‌నర్స్ సామ్యేలుకి ఇచ్చిన మంచి సలహా తీసుకునే జ్ఞానము సామ్యేలు దగ్గరుంటే మరిన్ని కష్టాలతో వచ్చినా అనంత జ్ఞానియైన దేవుడు, దేవుని జ్ఞానమైన యేసును కలుసుకునే వాడే కదా!

సాక్ష్యము

# జయకుమారి పట్నాయక్

నా పేరు జయకుమారి పట్నాయక్. మా తల్లి దండ్రులకు ఆఖరి కుమార్తెను. బొర్రా అనే చిన్న మారు మూల గిరిజన గ్రామం మాది. నేను మా తల్లిదండ్రుల గురించి అనగా మా కుటుంబంలో దేవుడు చేసిన అద్భు తాలను గూర్చి ఈ సాక్ష్యాన్ని వ్రాస్తున్నాను. ఈ సాక్ష్యంలో మా తల్లిగారి యొక్క పాత్ర ఎక్కువగా వుంది. మా తల్లిగారి పేరు రావుపల్లి రత్నమ్మ.

మా నాన్నగారు పేరు రావుపల్లి నరసింహం. ఈయన ఒక హిందూ కుటుంబం నుండి వచ్చిన వారు. ఆయనది ఒరిస్సా రాష్ట్రంలో జైపురం అనే ఊరు. మా తాతగారికి, మా నాన్నగారు పదమూడవ సంతానం. వీరిది చాలా పెద్ద కుటుంబం, సంపన్న కుటుంబం. మా నాన్నగారి కులం పట్నాయక్. వీరు కాళికాదేవి భక్తులు. చాలా మడి, నిష్టలు కలిగిన కుటుంబం. నాన్నగారు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేసేవారు. ఉద్యోగరీత్యా బదిలీ అయి అరకు మండలం, సుంకరమెట్ట అనే గ్రామం వచ్చారు. అప్పటికి ఆయనకు వివాహం కాలేదు.

సుంకరమెట్ట గ్రామ పెద్ద మా తాతగారు అయిన బురిడి యేసుదాసు. వీరిది దేవుని నమ్మిన కుటుంబం. తాతగారికి మా అమ్మగారు పుట్టిన రెండు నెలలలోనే ఆయన భార్యయైన మా అమ్మమ్మ చనిపోయింది. అందువలన తాతయ్య అమ్మని చూసుకోడానికి ఎవ్వరూ లేరు అని మరో వివాహం చేసుకున్నారు. కాని ఈమె మా అమ్మను శ్రమలు పెట్టారు. ఆ విధంగా మా అమ్మ మారుతల్లి పెంపకంలో శ్రమలు అనుభవిస్తూ 14 సంవత్సరాలు పెరిగింది. సుంకరమెట్ట గ్రామంలో చర్చి లేనందున ఎలాగైనా మందిరం నిర్మించాలని మా తాతగారు ఒక కొండ మీద మంచి మందిరం నిర్మించారు. ఆ మందిరం నిర్మాణ పనులలో అమ్మ కూడ సహాయపడింది (కూలి మనిషిగా). అమ్మ ఐదవ తరగతి వరకు చదివింది. ఆ గ్రామంలో సరైన స్కూలు వుండేది కాదు.

అదే సమయంలో మా నాన్నగారు కూడా అదే గ్రామంలో ఉద్యోగం చేస్తున్నారు. అప్పుడప్పుడు మా తాతగారిని కలుస్తుండేవారు. అప్పుడు మా అమ్మని చూసి ఈమెను వివాహం చేసుకుంటే బాగుంటుందని భావించి మా తాతగారిని అడిగారు. మా అమ్మ మారుతల్లి దగ్గర పడుతున్న బాధలు కూడా చూస్తుండేవాడు మా నాన్న. అప్పుడు తాతయ్య నాన్నతో "మీరు క్రిస్టియన్ కాదుకదా మీరు క్రిస్టియన్‌గా మారితే నాకు అభ్యంతరం లేదు" అన్నారు. అప్పుడు నాన్నగారు ఆలోచించి సరేనన్నారు. అప్పుడు తాతగారు నాన్నకు బైబిల్ ఇచ్చి ముందు పదిఆజ్ఞలు కంఠత చేయమన్నారు. అలాగే బాప్తిస్మం తీసుకోవాలన్నారు. సరేనని నాన్న ఒప్పుకున్నారు. ఆ సమయంలో ఒక మిషనరీ అయిన స్మిత్ అనే దొరగారు సేవ కొరకు ఆ ప్రాంతానికి వచ్చారు. ఆయన నాన్నగారిని పరిచయం చేసుకొని దేవుని గురించి చెప్పుండేవారు. మా తాతగారు ఆ గ్రామానికి నాయుడు (పెద్ద) కాబట్టి గ్రామానికి ఎవరు కొత్తవారు వచ్చినా ఆయనను కలిసేవారు. అలా తాతగారు, దొరగారు ఆ ప్రాంతంలో సేవ మొదలు పెట్టారు. నాన్న ప్రార్ధనలో ఆసక్తి చూపించటం వలన తాతయ్య అమ్మని ఇచ్చి వివాహం చేశారు. అమ్మ క్రిస్టియన్ అని ఈ వివాహం నాన్న తరపు వాళ్ళకు ససేమిరా ఇష్టంలేదు. నాన్నను ఆ కుటుంబం నుండి పూర్తిగా వెలివేశారు. వివాహం రోజునే నాన్న బాప్తిస్మం తీసుకున్నారు. ఆ రాత్రి నాన్న కులదేవత అయిన కాళికాదేవి నిజముగా వచ్చి నువ్వు నన్ను ఎందుకు వది లేస్తావురా? నిన్ను చంపేస్తాను అని భయపెట్టింది. నాన్న చాలా భయపడినప్పుడు ఆయన ప్రక్కన తలవైపు యేసు ప్రభువు నిలబడి 'నువ్వు భయపడకు. నేను నీకు తోడుగా వుంటాను' అని మూడుసార్లు పలికాడంట. వెంటనే నాన్నకు మెళకువ వచ్చి అమ్మతో ఈ దర్శనము గూర్చి చెప్పారు. అప్పటి నుండి అమ్మ నాన్నను ప్రార్ధనలో ముందుకు నడిపిస్తూ వచ్చింది.

తర్వాత కొంతకాలానికి ప్రక్క గ్రామమైన బొర్రాకేవ్స్‌కు బదిలీ అయింది. అమ్మా, నాన్న ఇద్దరూ ఆ గ్రామానికి వచ్చేశారు. ఆ గ్రామం కూడా గిరిజన గ్రామమే. అక్కడ దట్టమైన అడవి ప్రాంతం, పులులు తిరుగుతూ వుండేవి. కరెంటు లేదు, రోడ్లు లేవు. అలాంటి ప్రాంతంలో అమ్మా, నాన్నలు వుండటానికి నిర్ణయించుకున్నారు. ఆ ప్రాంతంలో

యేసుప్రభువు అంటే తెలియని గిరిజన జనం వుండేవారు. వారికి అమ్మ తన తీరిక సమయంలో దేవుని గురించి చెప్తూ వుండేది. అలా కొన్ని సంవత్సరాలు గడిచాయి. నాన్నకు ఆయా గ్రామాలకు బదిలీ అవుతూ వుండేది. మేము నలుగురు సంతానం. ఒక మగ, ముగ్గురు ఆడ సంతానం. మా చదువులు అంతా బయట ప్రాంతాలలో జరిగాయి.

ఇలా వుంటుండగా 1979లో మా నాన్నగారు చనిపోయారు. పిల్లల భారమంతా అమ్మ మీద పడింది. అన్నయ్యను మాత్రం ఆ గ్రామానికి సర్పంచ్‌గా అక్కడి గిరిజనులు ఎన్నుకున్నారు. అన్నయ్యకు, పెద్దక్కకు నాన్నగారు వున్నప్పుడే వివాహాలు జరిగాయి. మిగిలింది నేనూ, రెండో అక్క. అన్నయ్య కూడా ప్రజలకు సేవ చేస్తూ దేవునియందు భక్తిగా వుండేవాడు. అదే గ్రామంలో మేము పూర్తిగా స్థిరపడి పోయాము. ఎందుకంటే నాన్న తరపు వాళ్ళు మేము క్రిస్టియన్స్ అని మాకు దూరంగానే వున్నారు. ఇక అమ్మ తరపు వాళ్ళు మాత్రమే మాకు అండగా వుండేవారు. అందువల్ల బొర్రా గ్రామంలోనే స్థిరపడ్డాము. నాన్న ఆస్తిపాస్తులు గురించి కూడా నాన్న తరపు వాళ్ళను అడగలేదు. దేవుడే మనల్ని పోషిస్తాడు అంటుండేది మా అమ్మ.

తరువాత ఆ గ్రామంలో ఒక చర్చి కట్టించింది. అప్పుడు బొబ్బిలి బావగారు ఒక కట్టించారు. మా బావగారు విజయకుమార్‌గారితో కలిసి వైజాగ్ నుండి టి.కె.మహింతీ గారు అనే దైవజనులు అప్పుడప్పుడు మా గ్రామం వచ్చి మా ఇంట్లో వుండి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు సువార్త ప్రకటిస్తుండేవారు. సేవకు వచ్చిన వారికి మా ఇంట్లోనే ఆతిథ్యం ఇచ్చేవాళ్ళం. వారి బాగోగులు చక్కగా చూసుకొనేది మా అమ్మ. ఎంతమంది వచ్చినా భోజనం పెట్టటానికి ఎప్పుడూ సిద్ధంగా వుండేది. అన్నయ్యకు వివాహం జరిగింది ఒక హిందూ అమ్మాయి రావుపల్లి ఇందిరాభాయితో. ఆమె కూడా దేవుని తెలుసుకుని, బాప్తిస్మం తీసుకుని మంచి భక్తి కలిగిన బిడ్డగా మారి, మా అమ్మకు చాలా సహాయకారిగా వుండేది. ఇలా మా అమ్మ, వదినలు ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి ఆతిధ్యం ఇచ్చేవారు.

మా రెండో అక్క బొబ్బిలిలో సి.బి.యం. హాస్టల్లో వుండి చదువుకొనేది. నేను అమ్మకి దగ్గర గ్రామమైన అనంతగిరిలో చదువుకుంటూ వున్న సమయంలో సాతాను మా కుటుంబం మీద మరోసారి దాడిచేసింది. అదెలాగంటే మా అన్నయ్య అయిన రావుపల్లి ప్రసాద్ బొర్రా గ్రామ ప్రసిడెంట్ అయినందున చుట్టుప్రక్కల గ్రామాలలో మంచినీటి బావులు కట్టించాలని కొందరు బయట వ్యక్తులైన కాంట్రాక్టర్లని పిలిచి వాళ్ళకి పని అప్పజెప్పాడు. అయితే వాళ్ళు ఆ పనిలో కొంత మోసం చేశారు. గిరిజనులకు మోసం జరగటం అన్నయ్యకు ఇష్టం వుండదు. అందుచేత ఆ కాంట్రాక్టర్లని ఇలా ఎందుకు మోసం చేశారు, న్యాయంగా పని పూర్తి చెయ్యాలి కదా అని వాళ్ళతో గొడవపడ్డాడు. అయితే వాళ్ళు ఏమనుకున్నారో మాకు తెలీదు కాని, ఒకరోజు అన్నయ్యను మంచి మాటలతో ప్రక్క గ్రామానికి తీసుకెళ్ళి ఆ రాత్రి అక్కడ అన్నయ్యను హత్యచేశారు. అన్నయ్య ఆ చుట్టుప్రక్కల గ్రామాలలో మంచి పేరు పలుకుబడి వున్న వ్యక్తి. అమ్మలాగే అమాయకపు జనానికి సేవ చెయ్యాలని రాజకీయాల్లోకి వచ్చాడు. ఈ హత్య 1985 నవంబర్ 5న జరిగింది. అన్నయ్యకు వీరు తప్ప మరి శత్రువులు లేరు. అన్నయ్యకు ఐదుగురు పిల్లలు. ఇలా జరిగినా కూడా అమ్మ ఆ కాంట్రాక్టర్స్‌ని ఏమీ అనవద్దు, వారి మీద ఏ కేసూ పెట్టవద్దు అని గ్రామస్తులను ఒప్పించింది. నా బిడ్డ మేలు చేసి చనిపోయాడు, న్యాయం దేవుడు తీరుస్తాడు. మా కుటుంబం ఏడుస్తున్నట్లు వాళ్ళ కుటుంబాలు ఏడవకూడదు అని అందరినీ ఓదార్చింది. అక్కడ అమ్మ శత్రువులను ప్రేమించాలి అనే వాక్యాన్ని నెరవేర్చింది. అంత మంచిది మా అమ్మ. ఆమె ఆదర్శ మాతృమూర్తి. ప్రతి ఒక్కరిచే గౌరవించబడిన తల్లి. ఎక్కువ చదువులేకపోయినా మా అందర్నీ దేవుని భయభక్తుల్లో పెంచి పెద్దచేసింది. అందుకు అమ్మ శారీరకంగా, మానసికంగా ఎంతో కష్టపడింది. ఎన్ని కష్టాలు ఎదురైనా కృంగిపోకుండా ఇంతవరకు దేవుని కృపవలన ఆరోగ్యంగా మా మధ్య జీవిస్తుంది. ఇప్పుడు మా అమ్మకు 74 సంవత్సరాలు.

మా అమ్మ మా గ్రామానికి వచ్చిన సేవకులతో చుట్టు వున్న దూరగ్రామాలకు సెలవులకు వచ్చిన మమ్ములను నన్ను, అక్కను, అన్నయ్య కుమారుడిని వాళ్ళకి తోడిచ్చి పంపేది. ఇలా చిన్నతనం నుండి దేవుని సేవ చేసేవాళ్ళము. కొండలు, గుట్టలు, వాగులు దాటుకుంటూ దట్టమైన అడవి ప్రాంతంలో ప్రయాణం చేసి గిరిజనులకు సువార్త ప్రకటించే వాళ్ళం. వేసుకున్న చెప్పులు ఇంటికి తిరిగి వచ్చేసరికి రంధ్రాలు పడేవి. విశాఖపట్నం నుండి వచ్చిన సేవకులు కూడా ఈ విధంగా కష్టపడి ఆ ప్రాంతంలో సేవ చేశారు.

ఈ సేవా ఫలితమే కాబోలు ఇప్పుడు మా జీవితాలను ఎంతో సుఖంగా మార్చాడు దేవుడు. ఎంతో వున్నతమైన స్థానంలో మమ్మల్ని వుంచాడు. ఇప్పటికీ అమ్మవున్న ఆ గ్రామంలో సేవ చెయ్యాలని మా కోరిక. ఇప్పటికీ అమ్మ, అన్నయ్య కుమారులు రవి, రాజులతో కలసి అక్కడ సేవ జరిగిస్తున్నారు.

ఒకసారి 2006లో మేము అమ్మని చూడాలని బొర్రా వెళ్ళాము. అది మంచి వర్షాకాలం. రోడ్లు మట్టిపెల్లలు విరిగిపడి మూసుకుపోయాయి. ఆ సమయంలో అమ్మ ఎలా వుందో అని చూడటానికి వెళ్ళాము. సాయంత్రం నాలుగు గంటలకు బొర్రా గ్రామం చేరాము. అప్పటికి అమ్మ భోజనం చెయ్యలేదు. కారణం, ఎవరో సేవకులు పాతికమంది విశాఖపట్నం నుండి సువార్తకు వచ్చారు. అమ్మ గురించి తెలుసుకుని ఇంటికి వెళ్ళారు. అప్పుడు అమ్మ వారికి త్వరత్వరగా భోజనం సిద్ధంచేసి వారికి పెట్టిందని చెప్పింది. మంచిదే కదా అనుకున్నాము. కాని అమ్మ ఏదో ఆలోచిస్తుంది. "ఏంటమ్మా అలా వున్నావు?" అని నేను అమ్మను అడిగినప్పుడు. "ఈ వర్షాల వల్ల ఇక్కడ డిపోకి బియ్యం రాలేదు. ఉన్న కొంచెం బియ్యం సేవకులకు వండాను, ఇప్పుడు మీకు ఏమి వండాలా అని ఆలోచిస్తున్నాను'' అని చెప్పింది. అప్పుడు నేను "అందుకేనమ్మా దేవుడు ప్రేరేపించి మమ్మల్ని నీ దగ్గరకు పంపించాడు. నువ్వు ఏమీ దిగులుపడకు" అని ప్రక్క గ్రామానికి ఒక మనిషిని పంపించి బియ్యం తెప్పించాము. ఈ విధంగా తనకి లేకపోయినా ఇతరులను ఆకలితో పంపేది కాదు. ఇలాంటి మంచి కార్యాలే తన పిల్లలమైన మేము ఈ స్థితిలో వున్నందుకు కారణం. దేవుడు అమ్మకిచ్చిన మంచి హృదయాన్నిబట్టి దేవునికి స్తుతులు చెల్లిస్తున్నాము. ఆ ప్రాంతంలో జరుగుతున్న సేవనుబట్టి మీరు అందరూ ప్రార్థించండి. అద్భుతాల మీద అద్భుతాలు దేవుడు అమ్మ జీవితంలో, మా జీవితాలలో చేశాడు. అందుకు దేవునికి మేము అందరం కృతజ్ఞత కలిగివుంటాము.

అమ్మ ప్రార్థనలో పెంచింది. మంచి జీవితాలు ఇచ్చాడు దేవుడు. ఆ ప్రాంతంలో ఎవరికి బాగులేకపోయినా, అమ్మ కుటుంబము వారిని దేవుని ద్వారా ఆదరించి సహాయం చేస్తుంది. ఏమున్నా, లేకపోయినా తలగానే అమ్మను, తన కుటుంబాన్ని వుంచాడు. నేను మా అక్క కూడా సి.బి.యం. బోర్డింగ్‌లోనే చదువుకున్నాము. అక్కడ శర్మ, రజితంగార్ల ఆధ్వర్యంలో నేర్చుకున్న క్రమశిక్షణా, ప్రార్థనాశక్తి మాకు మా గ్రామాలలో సేవచేయుటకు చాలా ఉపయోగపడింది.



# పరిశుద్ధ గ్రంథము నిజమా?

ప్రభువు నందు ప్రియమైన పాఠకులారా ! పైన పేర్కొన బడిన ప్రశ్న ప్రతి విశ్వాసి ఏదో ఒక సమయంలో, సందర్భములో ఎదుర్కొనేదే. ఈ ప్రశ్న క్రొత్తది కాదు. మానవుని మొదటి శోధన "దేవుని మాట" గురించే మొదలైంది. సైతాను సర్పము రూపములో వచ్చి హవ్వతో, "ఇది నిజమా?" (ఆదికాండము 3:1) అని అడుగుతుంది. సైతాను మనలో ప్రవేశించి ఇప్పటికి అదే సందేహము వెలి బుచ్చుతూ ఉంటుంది.

మన మీద ఇలాంటి ప్రశ్నల దాడి జరిగినప్పుడు దేవుని వాక్యం అనే డాలుతో ఎదుర్కొనాలి. యేసుప్రభువు అరణ్యంలో సైతానుచే శోధింపబడినప్పుడు ఆయన వాక్యముతోనే ఎదుర్కొన్నాడు. మనము ఈ వాక్యము ద్వారానే ఇతరుల సందేహాలు తీర్చాలి. ఎందుకంటే వాళ్ళు మన దగ్గరకి నిజమార్గము తెలిసికొనుటకు వస్తారు. 1పేతురు 3:15-16లో ఈ విధంగా వ్రాయబడి ఉంది. "నిర్మలమైన మనసాక్షి కలిగిన వారై, మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతి వానికిని సాత్వికముతోను, భయముతోను సమాధానము చెప్పుటకు సిద్ధముగా ఉండుడి".

మనమిప్పుడు "పరిశుద్ధగ్రంథము నిజము" అని చెప్పుటకు 9 విధములైన రుజువులు ధ్యానిద్దాము,

1. పరిశుద్ధగ్రంథము వల్ల పరిణామాలు
2. వివిధ విషయాలతో కూడిన ఏకత్వము
3. తప్పులు లేకుండుట
4. పరిశోధనలు
5. శ్రేష్టత
6. రచించిన వాని పేరు గ్రంథములో పొందు పరచుట
7. ప్రచనములు నెరవేరుట
8. వివిధ మార్గములను కొట్టివేయుట
9. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే శక్తి.

ఈ విషయాలన్నీ శ్రద్ధగా చదివి ధ్యానించిన యెడల మనము అన్యులకు దైవ వాక్యము బోధించే సమయంలో ఉపయోగపడ్తాయి.

**1) <u>పరిశుద్ధ గ్రంథము వల్ల పరిణామములు :</u>** పరిశుద్ధ గ్రంథము అద్భుతాలతో నిండిన గ్రంథము. అవి ఇప్పటికీ జరుగుతున్నాయి కాబట్టి ఈ గ్రంథము నిజమైనదని తెలుసు కోవచ్చును.

బైబిల్ గ్రంథములో మనకివ్వబడిన వాగ్దానాలు ఎత్తిపట్టి మనము ప్రార్ధన చేసినప్పుడు స్వస్థత, అలవాటు నుండి విడుదల. జీవితాలు మారిపోవుట, దయ్యములు వెళ్ళ గొట్టుట, ఇంకా అడిగినవన్నీ సమకూరుట లాంటివి ఎన్నో అద్భుతాలు జరుగుచున్నట్లు మనము చూస్తున్నాము.

ఒక నాస్తిక వాది ఒక బోధకున్ని ఒక వాదనకు పిలిచాడట. ఆ బోధకుడు "నేను యేసు ప్రభువు ద్వారా జీవితాలు మారిన 100 మందిని తీసుకొస్తాను. నీవు కూడా నాస్తికత్వము ద్వారా జీవితాలు మారిన 100 మందిని తీసుకొని రా. అప్పుడు వాదించుకుందాము" అన్నాడట. అంతే, ఆ నాస్తికుడు మరలా ఆ బోధకుని దగ్గరకు రాలేదు.

దేవుడు మనతో తన వాక్యము ద్వారా మాట్లాడు తుండగా, ఆయన జీవితాలను మారుస్తాడు. ప్రతి మనిషి యొక్క కుటుంబము యొక్క దేశము యొక్క నైతిక విలువ లను పెంచుతాడు.

**2) <u>వివిధ విషయములతో కూడిన ఏకత్వము :</u>**

నలభై మంది ఒకే గ్రంథము (బైబిలు) వ్రాయడము అనే క్రియను మీ మనసులో ఊహించుకొండి. అందులో లాయర్లు, డాక్టర్లు, బెస్తవారు, రాజులు, రైతులు, కవులు, సైనికులు, వ్యాపారస్తులు, గొఱ్ఱెల కాపరులు ఉన్నారు. ఈ గ్రంథము మొత్తము రచించుటకు 1600 సంవత్సరాల కాలం పట్టింది, మోషే వ్రాసిన ధర్మశాస్త్రము క్రీస్తు పూర్వము 1500 సంవత్సరంలో మొదలైంది. యోహాను వ్రాసిన ప్రకటన గ్రంథం క్రీస్తు పుట్టిన తరువాత 100 సంవత్సరా లకు పూర్తయింది. ఇంత కాల వ్యవధిలో వివిధ రకాల మనుష్యులు, వారి రకరకలా జీవన విధానములు, వారి వివిధ కాల ఆచారాలను బట్టి చూస్తే ఈ గ్రంథములో ఏకత్వము రావడము అసంభవము అనిపిస్తుంది. కాని బైబిల్ గ్రంథములో అసంభవాలు సంభవాలు కావడమే విశేషం.

దీనికి కారణం ఈ గ్రంథం దేవుని పరిశుద్ధ ప్రేరేపణతో లిఖించబడినది కావడమే.

**3) <u>తప్పులు లేకుండుట</u>** : బైబిలు గ్రంథంలో ఎక్కడా తప్పులు దొర్లలేదు. చారిత్రక సంఘటనలు గాని, ప్రజలు, చారిత్రక స్థలాలు, సాంఘిక అలవాట్లు, రాజకీయ పరిణామాలు అన్నీ ఖచ్చితంగా వ్రాయబడి ఉన్నాయి. చాలా మంది విద్యావేత్తలు పరిశోధించి ఇవన్నీ కరక్ట్‌గా ఉన్నాయని తెలుసుకున్నారు. మన పాఠ్యపుస్తకాల్లో పరిశోధనలను ఆధారం చేసుకొని చాలాసార్లు మార్పులు చేస్తుంటారు. కాని బైబిలులో మాత్రం ఎప్పుడూ మార్పులు రాలేదు. గ్రంథకర్తలు ఎంత మంది ఉన్నా, వాళ్ళ ఆలోచనలు ఎంత వేరుగా ఉన్నా, బైబిలు రచించేటప్పుడు మాత్రం అందరికీ ఒకటే ప్రేరణ కాబట్టి అంతా ఒకటిగానే ఉంది.

ఒక దేశం గురించి వ్రాసేటప్పుడు ఆ దేశ చరిత్రకారులు వాళ్ళ దేశ అధికారుల తప్పులు దాచిపెడుతుంటారు. కాని బైబిలులో పక్షపాతం లేకుండా అందరి తప్పులు లిఖించ బడ్డాయి. వాళ్ళ నీతి, న్యాయ ప్రవృత్తి కాకుండా వాళ్ళ విఫలాలు, వాళ్ళ పాపాలు కూడా వ్రాయబడి ఉన్నాయి. అలా ఎందుకు జరిగిందంటే వాళ్లు చేసిన తప్పులు, పర్యవసానాలు తెలుసుకుంటే మనము ఆ విధంగా చేయకుండా ఉంటామనే ఆశ దేవునికి ఉంది. బైబిలులో ఏ విషయాలూ దాచకుండా ఉండడము ద్వారా అందులో తప్పులు లేవని మనము గ్రహించవచ్చును.

**4) <u>గ్రంథములోని శ్రేష్ఠత</u> :** బైబిలు గ్రంథము సర్వాంతర్యామి. గొప్ప జ్ఞాని అయిన ప్రేమగల దేవుని ప్రేరేపణతో లిఖింప బడినది. కాబట్టి ఆత్మీయ పాఠాలతో నింపబడి అన్ని గ్రంథాల్లో కెల్ల శ్రేష్ఠత సంపాదించుకొంది. బైబిలును ఎన్ని సార్లు చదివినా అది కొత్తగానే ఉంటుంది. ఎందుకంటే అది ఎప్పటికి తరిగిపోని ధనరాశి, పరలోకపు గనిని, దేవుని నిత్యసత్యాల గని. శతాబ్దాల తరబడి మనుష్యులు ఈ గనినిలో నుండి పరలోకపు ముత్యాలను మోసుకెళ్తూనే ఉన్నారు. ఈ గని నుండి సత్యరత్నాలను త్రవ్వుకుంటూనే ఉన్నారు.

చిన్న పిల్లలు సహితము చదువుటకు ఇష్టపడతారు. అయితే గొప్ప జ్ఞానులు కూడా దీనిలోని లోతైన సత్యాన్ని గ్రహించలేరు. వందసార్లు చదివినా ప్రతిసారి కొత్తవిషయం కనబడుతుంది. మోషే దేవుని దగ్గర నుండి పొందిన ధర్మశాస్త్రములోని సూచనలు చాలా గొప్ప శ్రేణికి చెందినవై ఉన్నాయి. ఇప్పటికి వాటి ఆధారంగా శాసనాలు చేయబడు తున్నాయి.

**5) <u>పరిశోధనలు</u> :** పురాతన విషయాలను గురించి చేసే పరిశోధనలల్లో బైబిలులో వ్రాయబడిన విషయాలన్నీ నిజమని నిరూపించుటకు చాలా ప్రతులు, శిధిలాలు లభించినవి.

**6) <u>రచించిన వాని పేరు గ్రంథములో పొందుపరచుట:</u>** మనము ఒక గ్రంథము చదివినప్పుడు ఆ రచయిత పేరు అందులో లభించినప్పుడు అది నమ్ముతాము బైబిలులో దేవుడే ఈ గ్రంథకర్త అని వ్రాయబడి ఉంది. 2తిమోతి 3:17లో ఈ విధంగా వ్రాయబడి ఉంది. "దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుట కును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది. "దైవావేశము వలన " అని వ్రాయబడి ఉంది కాబట్టి దేవుడే దీని రచయిత అని తెలియు చున్నది.

**7) <u>ప్రవచనములు నెరవెరుట:</u>** బైబిలులోని ప్రవక్తలు ఒక సినిమాలో చూచినట్లుగా రాజ్యాలు ఏర్పడడము, పడిపోవడం, యోరూషలేము నాశనమగుట, తిరిగి నిర్మింపబడుట, ఇంకా భవిష్యత్తులో జరిగే అనేక విషయాలు చూశారు. వారు చూసి వ్రాసినవి ప్రవచనాలు అంటారు. ఈ ప్రవచనాలు నెరవేరుట అనేది దేవుని ప్రేరేపణే. ప్రవచనాలు జరుగుటే గాక ఆనాటి ప్రవక్తలు ధనాపేక్షతో ప్రవచనాలు చెప్పేవారు కాదు. వారు చాలా భక్తి పరులుగా ఉండి ఏ జనాంగమైన తప్పు మార్గంలో పోతున్నప్పుడు వాళ్ళకు హెచ్చరిక ఇచ్చే రకంగానూ, వారు వారి చెడు నడత నుండి సక్రమ మార్గములోకి వస్తే వారికి శిక్ష రాదనే విషయాలు చెప్పేవారు. బైబిలులోని ప్రవచనాలన్నీ దేవుని ద్వారా వచ్చినవని తెలుపుటకు ఒక రుజువు ఏమంటే అవి జరగడమే కాకుండా అవి జరిగిన తర్వాత ప్రజలు దేవునితో దగ్గర సహవాసం ఏర్పరచుకున్నారు.

**8) <u>వివిధ మార్గములను కొట్టి వేయుట:</u>** ఏదైనా ఒక పని ఎవరు చేశారా అని కనిపెట్టేదానికి ముందు ఎవరెవరు ఏ ఏ మార్గముల ద్వారా చేయగలరు అని ఆలోచించి, చేయలేరు అనే మార్గములన్నీ కొట్టివేసినప్పుడు సరైన మార్గం గోచరిస్తుంది.

(1). మంచి వారు గాని, చెడ్డ వారు  గాని వాళ్ళ సొంత తెలివితో వ్రాసినవారు.

(2). సైతాను వలన ప్రేరేపింపబడిన వారు.

(3). దేవుని ద్వారా ప్రేరేపింపబడనవారు అయి ఉండమచ్చును. కాని ఆ గ్రంథకర్తలందరూ దేవునిచే ప్రేరేపింపబడి వ్రాశాము అంటున్నారు. తమ సొంత ఆలోచనలతో, తెలివితో వ్రాసేవాళ్లు ప్రవచనాలు కరెక్ట్‌గా చెప్పలేరు. అందుకని వాళ్ళు వ్రాసారు అనే ఆలోచన కొట్టివేయవచ్చు. సైతానుచే ప్రేరేపింపబడ్డవారు సత్యము, నీతి, న్యాయము గురించి వ్రాయలేరు. బైబిలు చెడును, సైతాను పనులను ఖండించి శిక్షిస్తుంది. సైతాను తన్ను తాను శిక్షించుకోదు గదా. అందుకని ఈ ఆలోచన కూడా కొట్టివేయవచ్చును. ఇక దేవునిచే ప్రేరేపింపబడ్డవారే వ్రాసారనే నిశ్చయతకు రావచ్చును.

**9) <u>ప్రతికూల పరిస్థికులను ఎదుర్కొనే శక్తి :</u>** బైబిలులో కొన్ని ప్రతులు 3500 సంవత్సరాల క్రిందటవి. కొత్తగా వ్రాసినవి కూడా 1900 ఏళ్ళ క్రిందటివి. ఇన్ని సంవత్సరాలుగా దేవుడే తన వాక్యాన్ని సంరక్షించి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే శక్తి ఇచ్చి ఉన్నాడు.

కాలం గడిచే కొద్దీ పుస్తకాలు, మహాగ్రంధాలు అన్నీ పాడైపోతాయి. ప్రజలు వాటిని గురించి మరచి పోతారు. కాని బైబిలు విషయంలో ఈ విధంగా జరగలేదు. ఈ 21వ శతాబ్దానికి సంభందించిన సమస్యలకు కూడా బైబిలులో పరిష్కారము దొరకుచుండడముచే బైబిలుకు ఆదరణ తగ్గలేదు. ఇన్ని విధాలుగా ఆలోచిస్తే బైబిలు సత్యమనీ, కాల పరీక్షలన్నీ నెగ్గిందని చెప్పవచ్చును.

బైబిలును నాశనం చేయాలని, బైబిలు చదివే వారిని చంపాలని కొందరి రాజులు ప్రయత్నించారు కాని బైబిలు ఇంకా సజీవంగా ఉంది. 1పేతురు 1:24-25లో " సర్వ శరీరులు గడ్డిని పోలినవారు, వారి అందమంతయు గడ్డి పువ్వువలె ఉన్నది. గడ్డి ఎండును దాని పువ్వును రాలును. అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును ". అని వ్రాయబడి ఉంది. దేవునికి స్తోత్రము.

బైబిలు దేవుడు మనుషులకు ఇచ్చిన వరం. బైబిలు దుఃఖంలో ఉన్న వారిని ఓదారుస్తుంది. సమస్యల్లో ఉన్నవారికి పరిష్కార మార్గం చూపిస్తుంది. జీవితంలో వచ్చే ఒడిదుడుకులను తట్టుకోని నిలబడగలిగే ధైర్యాన్ని ప్రసాదిస్తుంది. అనుదిన జీవితానికి కావలసిన వెలుగును దయచేస్తుంది. మనమంతా దేవుని కుమారులుగా, కుమార్తెలుగా జీవించ డానికి సహాయపడుతుంది. దేవుని కృపను పంచి పెడుతుంది.

మీరందరూ దేవునికి వాక్యము నిజమైనదని తెనిసికొని అందరికీ తెలిపి దేవునికి ప్రియమైన బిడ్డలుగా జీవించాలని మీ కోసం యేసుక్రీస్తు నామమున ప్రార్థిస్తున్నాను. ఆమేన్.

**- బి. విమలారెడ్డి, హైదరాబాద్**

---

(24వ పేజీ తరువాయి...)

**తోటను పెంచే తోటమాలి ఆ తోటకు తానే నిప్పు పెడితే?** అదే జరిగింది. వెంటనే హాస్టల్‌కు వెళ్ళింది. ఇప్పుడు జ్ఞానం వచ్చింది. ఇప్పుడు తాను మోసపోయాననే సత్యాన్ని గ్రహించింది. తన తల్లిదండ్రులను, దేవున్ని అందర్నీ మోసగించి చివరకు మోసపోయాను అని అవమానంతో కుమిలి కుమిలి ఏడ్చింది.

శిరీషా! శిరీషా! ఎంతసేపు తలుపులు తట్టినా తలుపు తెరవలేదు. తోటి స్టూడెంట్స్ అంతా కలిసి తలుపులు బద్దలు కొట్టారు. ఇంకెక్కడి శిరీష. ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఇంకెవరూ మోసం చేయలేని తీరాలకు వెళ్ళిపోయింది ఈ శిరీష. **ఇది వాస్తవంగా జరిగిన సంఘటన. పేర్లు మార్చి మీకు ప్రచురించాం.**

ప్రేమంటే పడి చచ్చే ప్రియ స్నేహితులారా! దయచేసి ఆలోచించండి. నిన్న శిరీష, నేడు నీవు కావచ్చు. ఈ మోసకరమైన ప్రేమ ఉచ్చులో బలి కాకముందే నిన్ను మనసారా ప్రేమించే, నీ కొరకు సర్వస్వము కోల్పోయి కడకు సిలువలో నీ కొరకై బలియైపోయిన నీ ప్రియుడైన యేసును ప్రేమించి, పరిశుద్ధముగా జీవించడానికి నేడే తీర్మానం చేసుకో!

గొప్ప బహుమతి! ఎటువంటి ఒత్తిడి వచ్చినప్పటికీ యోసేపువలె 'ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా నేనెట్లు పాపము చేయుదున'ని (ఆది.39:9,10) చెప్పి ఆమె యొద్ద నుండి పారిపోయినట్లు నేను కూడా యోసేపువలె నా శరీరాన్ని ఎవరూ తాకకుండా పరిశుద్ధంగా కాపాడుకుంటాను అని మీరు తీర్మానం చేసుకోండి.

ఎంతకాలం?

# నేటి ప్రేమాయణం

**(డా॥ పి. సతీష్‌కుమార్, కల్వరి టెంపుల్, హైదరాబాద్‌వారి రచన)**

శిరీషా నువ్వు లేనిదే ఒక్క నిమిషం కూడా బ్రతకలేను. నీవే నా ప్రపంచం. నిన్నే ప్రేమిస్తున్నానని నవీన్ అంటుంటే బిత్తరపోయింది. తాను ఒక దైవభక్తిగల కుటుంబంలో పుట్టింది. ఎంతో గొప్ప ఉద్దేశముతో యూనివర్సిటీలో చేరింది. ఏంటీ ఈ మనిషి గొడవ అనుకుంటూ విసుగ్గా నవీన్ దగ్గర్నుండి వెళ్ళిపోయింది. హాస్టల్లో చేరిన వెంటనే తన రూమ్మేట్ తన బాయ్‌ఫ్రెండ్ బైక్ మీద నుండి దిగటం చూసింది. అందరికీ ఫ్రెండ్స్ వున్నారు. నాకు కూడా వుంటే తప్పేముంది అనే ఆలోచనలో పడింది. కాసేపైన తరువాత బైబిల్ తెరిచింది. కాని చదవబుద్ధి కాలేదు. ప్రార్థన చేయాలని వుంది. కాని మనసు రాలేదు. వీణా, ప్రేమించడం తప్పా? అని తన ఫ్రెండ్‌ని అడిగింది. భలేదానివే! ఈ రోజుల్లో ప్రేమించకపోతే తప్పు. ఇది ప్రేమలోకం. ఏం! ఏమిటి? ఎవరినైనా ప్రేమించావా? అయితే ఇంకేం నువ్వు కూడా మాలో చేరావన్నమాట. కంగ్రాట్స్! అంటూ వంత పాడింది వీణ. ఏం చేయాలో అర్థంకాలేదు శిరీషకు. ఈలోపు తనను ఆత్మీయంగా ప్రేమించే సోదరి వచ్చి కొన్ని బైబిల్ మాటలు చెప్పింది కాని ఏమీ బుర్రకెక్కలేదు. అంతేకాకుండా తన మనస్సులో వున్నది చెబితే? ఎక్కడ పిచ్చిపిచ్చి ఆలోచనలు మాని దేవునియందు భయభక్తులు కలిగివుండు అంటుందోనని కనీసం నోరు కూడా మెదపలేదు.

ఎవరెన్ని చెప్పినా వినకుండా నవీన్‌తో తిరగటం మొదలు పెట్టింది. తన తల్లిదండ్రులకు ఈ విషయం తెలిస్తే వారి గుండె ఆగిపోతుంది. వారి పరువు ప్రతిష్టలు మంట కలిసిపోతాయి. అయినా ఇవేమి తన మనసుకు రావటం లేదు. ప్రస్తుతం నవీనే తన ప్రపంచం. తనను చూడకుండా ఒక్క గంట కూడా వుండలేదు. అతన్ని ప్రేమించటం మొదలైన తరువాత చర్చికి వెళ్ళటం, బైబిలు చదవటం పూర్తిగా మానేసింది. పాస్టరుగారు ఎదురై ఎంతోసేపు శిరీషను బ్రతిమిలాడారు. ప్రేమతో ఎన్నో విషయాలు చెప్పారు. కానీ ఏవీ మనస్సుకు ఎక్కటం లేదు. వీళ్ళంతా పిచ్చివాళ్ళు. వీళ్ళకు ప్రేమంటే ఏమిటో అస్సలు తెలీదు. తాను ఎంతో అదృష్టవంతురాలననుకుంది. నన్ను ప్రాణంగా ప్రేమించేవాడు దొరికాడు. ఇంకేం కావాలి? అందుకే అతను లేకుండా వుండలేకపోతున్నాను అని కలలు కనింది.

అదను చూసుకొని అసలు రూపాన్ని బయటపెట్టాడు నవీన్. మనం హాస్టల్లో వుంటే మనల్ని బ్రతకనివ్వరు. మనం హాస్టల్ బయట ఒక రూము తీసుకొని వుంటే ఏ గొడవ వుండదు. కలిసి చదువుకోవచ్చు, కలిసి వుండొచ్చు. శిరీషకు ఆ ఆలోచన ఏమాత్రం తప్పు అనిపించలేదు. ప్రేమ మైకంలో కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా సరే అంది. కొన్ని రోజులు గడిచాయి. డాక్టర్‌గారూ! శిరీషకు ఏంటి సమస్య అని అడుగాడు నవీన్. ఆమె గర్భవతి అని చెప్పాడు డాక్టర్. ఈ విషయం విన్న వెంటనే నవీన్ గుండెల్లో రాయి పడింది. ఏం చేయాలి? అబార్షన్ ఒక్కటే మార్గం. శిరీషను ఒప్పించి అబార్షన్ చేయించాడు. అలా మరి కొన్నాళ్ళు గడిచాయి. శిరీష చదువు పూర్తిగా పాడైపోయింది. ఆరోగ్యం కూడా దెబ్బతింది.

నవీన్, శిరీష మళ్ళీ హాస్పిటల్‌కు వెళ్ళారు. డాక్టర్‌గారు నవీన్‌తో 'ఇప్పటికి మూడుసార్లు అబార్షన్ చేయించారు. మళ్ళీ చేయించటం మంచిది కాదు, ఆలోచించండి' అన్నాడు. ఆ మాట విన్న నవీన్‌కి ఒక్క నిమిషం అని చెప్పి బయటకు వచ్చాడు. కాసేపైన తర్వాత, నవీన్... నవీన్... అంటూ బయటకు వచ్చింది శిరీష. ఎక్కడ నవీన్, మాయమైపోయాడు. హాస్టల్ అంతా వెతికింది. ఎక్కడా లేడు. రూమ్‌కొచ్చింది, అతని బట్టలు, వస్తువులూ ఒక్కటీ లేవు. హాస్టల్‌కి వెళ్ళింది. తన క్లాస్‌మేట్ అయిన సుధీర్‌ని నవీన్ గురించి అడిగింది ఆత్రంగా. ఇప్పుడే శాంతి, నవీన్ బైక్ మీద వెళ్తుంటే చూశాను అని చెప్పాడు. గుండె పగిలిపోయింది. అడుగులు తడబడు తున్నాయి. ప్రపంచం తన చుట్టూ నవ్వుతూ తిరుగుతున్నట్లు అనిపించింది. ఎన్నిసార్లు ప్రయత్నించినా నవీన్ కలవలేదు. ఒకసారి బైక్‌మీద ఎదురైతే కనీసం ముఖం కూడా చూడలేదు. చివరికి ఒకరోజు నవీన్ దొరికాడు. కాళ్ళవేళ్ళ పడింది. నన్ను అన్యాయం చేయొద్దు అంటూ కన్నీరు మున్నీరుగా ఏడ్చింది. నవీన్ ఒకటే మాట అన్నాడు. నీకు నాకు ఎటువంటి సంబంధం లేదు. నీ ముఖం నాకు చూపించకు.

(...మిగతా 23వ పేజీలో)

క్విజ్ **48**

# నవంబర్ నెల ప్రశ్న?

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**1. ఎలీమెలెకు తన భార్యా, కుమారులతో మోయాబు దేశమునకు వెళ్ళిన కారణమేమి?**

**2. ఎలీమెలెకు పెద్దకుమారుడెవరు?**

**జవాబుల కొరకు రూతు గ్రంథం చదవండి**

**ప్రయత్నించిన వారు :**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి, హైదరాబాదు**
**శ్రీమతి పి.జె. సత్యవాణి, తెనాలి**
**శ్రీమతి యం. సత్యవతి జాకబ్, నెల్లూరు**

## అక్టోబర్ నెల ప్రశ్నలకు జవాబులు :

1. **కుడిచేతి పుత్రుని సంతతిలో ఎడమచేతివాటము గల వారు అధికము. వారెవరెవరు?**

**జవాబు:** కుడిచేతి పుత్రుడు అనగా బెన్యామీను (ఆది. 35:18). ఆయన సంతతిలో ఎడమ చేతివాటము యెహూదు (న్యాయా. 33:15), వడిసెల విసరు వారు 700 మంది (న్యాయా. 20:16).

2. **న్యాయాధిపతులలో అధికులు ఏ గోత్రమునకు చెందినవారు?**

**జవాబు :** న్యాయాధిపతులలో అనేకులు మనష్షే గోత్రమునకు చెందినవారు.

1. యాయీరు (న్యాయా. 10:4)
2. గిద్యోను (న్యాయా. 6:15)
3. అబీమెలెకు (న్యాయా. 9:1)

### ఈ నెల పోషకులు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| శ్రీమతి ఉమాకుమారి | త్రివేంద్రం | 3000 | శ్రీ అశోక్ | హైదరాబాద్ | 1000 |
| డా॥ పి. సతీష్‌కుమార్ | హైదరాబాద్ | 2000 | శ్రీ జాకబ్ | దర్శి | 500 |
| శ్రీమతి సి.హెచ్. సంపూర్ణ | నర్సరావుపేట | 2000 | శ్రీ డానియేల్ పిళ్ళై | హైదరాబాద్ | 500 |
| శ్రీ సి.హెచ్.సాల్మన్‌రాజు | నర్సరావుపేట | 2000 | శ్రీ సాల్మన్‌రాజు | కడప | 500 |
| రెవ.డా॥ కె.యం.జాన్ | జనగాం | 2000 | శ్రీమతి రాజకుమారి | నెల్లూరు | 500 |
| డా॥ పి. హుస్సేనయ్యా | బేస్తవారపుపేట | 2000 | శ్రీ దేవకుమార్ | సూళ్ళూరుపేట | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యమ్మ | ఒంగోలు | 1200 | శ్రీ బెన్నిసన్ | బెంగుళూరు | 200 |
| అపో. ఎబినెజరు | హైదరాబాద్ | 1000 | శ్రీ దేవదానం | దర్శి | 150 |
| రెవ.డా॥యం.యస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 | శ్రీ నరేంద్రజాకబ్ | ఒంగోలు | 150 |





## ఎస్.యం.ఎస్. పరిచర్య

**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో 9908822365 నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు ప్రియులు **ఎ.యన్.ఆర్.జక్కంగారు** ప్రతినెల రూ. 1000/- అందించుచున్నారు. వారికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.



సాక్ష్యము

# కీ.శే. రెబ్బా ప్రసాదరావు

గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాలోని పెసర్లంక గ్రామములో రెబ్బా పున్నయ్య. కోటమ్మ దంపతులకు రెబ్బా ప్రసాదరావు ద్వితీయ సంతానముగా జన్మించారు. అక్క, తమ్ముడు, చెల్లి ఆయనకు వుండిరి. వీరు విగ్రహారాధికులు. వారి గృహా దేవత పాము. వీరు పుట్టలోని పామును పూజిస్తూ పుట్టలో పాలు పోసేవారు. ఆ దేవత పేరు సుబ్బారాయుడు. ఆ దేవత పేరును బట్టి ప్రసాదరావు తల్లిదండ్రులు ఈయనకు సుబ్బారావు అని పేరు పెట్టారు. వారి తల్లిదండ్రుల అలవాటు ప్రకారము పుట్టకు, పుట్టలోని పాముకు నమస్కరించేవారు.

ప్రసాదరావు ఆరు సంవత్సరాల వయస్సులో 1925వ సంవత్సరం భయంకరమైన తుఫాను వచ్చింది. ఉప్పెన వచ్చి వారి గృహములన్నియు కొట్టుకుపోయినవి. ఆ ప్రాంత మంతయు జలమయమైనది. కొంత మంది చనిపోయారు, అనేకులు నిరాశ్రయులైరి. ఆయన చనిపోయినాడని అందరు తలంచారు ఎంతో వెదుకగా ఎక్కడో ఒక చెట్టుకు వ్రేలాడు చున్నాడు. ప్రభువు ఆశ్చర్యకరంగా తన బిడ్డను పసి ప్రాయమునుండి కాపాడుకుంటూ వచ్చారనుటకు యిది ఒక నిదర్శనము.

చిన్నతనంలో వారి గ్రామములోవున్న పాఠశాలకు వెళ్ళి చదువుకొనుచుండెడి వాడు. తర్వాత వారి అమ్మమ్మ గారి గ్రామమైన బోడపాడు వెళ్ళి అక్కడ వుంటూ 8 తరగతులు చదువుకున్నాడు. ఆ తరువాత పొన్నూరు హైస్కూలులో యస్.యస్.యల్.సి. వరకు చదివిరి. చదువులో చాలా తెలివైన వారు. యస్.యస్.యల్.సి.లో లెక్కల్లో నూటికి నూరు మార్కులు సంపాదించిరి.

పరీక్షలు వ్రాసి యింటికి వెళ్లగానే వివాహాము చేసికొన వలసినదిగా తన తండ్రి ప్రసాదరావును అడిగిరి. అందుకు తండ్రి మాట ప్రకారము అంగీకరించి, పెనుమూడి అనే గ్రామములో శ్రీ బొల్లెద్దు జాన్, సువార్తమ్మల ఏకైక కుమార్తె అయిన లూదియమ్మను చూచిరి. ప్రసాదరావు గారి కుటుంబం హిందువులు, విగ్రహారాధికులు గనుక క్రైస్తవులుగా మారితే గానీ తమ కుమార్తెను వివాహామునకు యివ్వమని జాన్ చెప్పిరి. లూదియమ్మపైగల ఆసక్తిని బట్టి తప్పక అమెను వివాహాం చేసికోవలెననే ఉద్దేశ్యంతో క్రైస్తవులుగా మారాలంటే ఏమి చేయవలెనని జాన్‌గారిని అడిగిరి. పరలోక ప్రార్థన, పదిఆజ్ఞలు, విశ్వాస ప్రమాణము కంఠస్తము చేస్తే బాప్తిస్మం ఇస్తామని చెప్పిరి. పెండ్లి చేసుకొవాలనే అతృతతో ప్రసాదరావు ఒక్క రోజులోనే పై మూడు కంఠత పెట్టిరి. జాన్ గారు మెకాలే దొరగారితో బాప్తిస్మం యిప్పించిరి. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో బాప్తిస్మమిచ్చిరి. అప్పుడు సుబ్బారావు అనే పేరుకు బదులుగా ప్రసాదరావు అని పేరుకు నామకరణం చేసిరి. సుబ్బారావు పేరు ప్రసాదరావుగా మార్చబడింది గాని జీవితం మార్చబడలేదు. 1937వ సంవత్సరం జూన్ నెల 19వ తేదీన ప్రసాదరావుకు, లూదియమ్మలకూ వివాహాము జరుపబడెను. దేవుడు వారి దాంపత్య జీవితమును ఆశీర్వదించి పదిమంది కుమారులను,ఒక కుమార్తెను ప్రసాదించెను. వారిలో నలుగురు కుమారులు మరణించగా మిగిలిన ఏడుగురు బిడ్డల కుటుంబములు ప్రభువునందు ఆనందించుచున్నారు. 1937-39 వరకు ప్రసాదరావు గుంటూరులో టీచర్స్ కోర్సు, లూదియమ్మ మంగళ మందిరములో బైబిల్ ట్రైనింగ్ చదివిరి. ప్రసాదరావుకు టీచ్చర్ ట్రైనింగ్ పూర్తి అయిన తరువాత వారి మామగారైన జాన్‌కు లూదరన్ మిషన్‌లో పలుకుబడి ఉన్నందున ప్రసాదరావు, లూదియమ్మలకు బొబ్బర్లంకలో ఉపాధ్యాయులుగా ఉద్యోగము యిప్పించారు. వారిరువురు 1944 వరకు బొబ్బర్లంక, పెనుమూడి, పేటేరు, ఉప్పూడి అనే వివిధ గ్రామాలలో పనిచేసిరి.

1944 ఫిబ్రవరి 11-13 తేదీలలో పాస్టర్లకు, ఇవాంజి లిష్టులకు, టీచర్లకు రేపల్లెలోని ఆయోవా కాంపౌండ్‌లో ఉజ్జీవ కూటములు జరుపబడెను. కీ.శే. దానియేలు ఆయన సతీమణి దీవెనమ్మ ఆ కూటములలో బోధించుటకు పిలువబడిరి. గొప్ప ఉజ్జీవము ఆరంభమై అనేకులు కన్నీటితో తమ పాపములు ఒప్పుకొనుచు రక్షింపబడుచుండిరి. ప్రసాదరావు ఆ ఉజ్జీవ కూటములకు హాజరుకాలేదు. ఆయన భార్య లూదియమ్మను కూడా ఆటంకపరిచిరి. అయినను చాటుగా ఆమె హాజరై దేవుని వాక్యము వినినది. ఆఖరి కూటములో ప్రసాదరావు మామ గారైన బొల్లెద్దు జాన్‌గారు దానియేలుగారితో మాట్లాడిరి. రక్షించబడలంటే నీ పాపాలు దేవుని దగ్గర ఒప్పుకోవాలి. ప్రభువు నీ పాపాలు క్షమిస్తాడని దానియేలుగారు జాన్‌గారితో చెప్పిరి. పెనుమూడిలో తన యింటికి వెళ్ళిన జాన్‌గారు మంచి ఘాటైన పొగాకు చుట్ట కాల్చి ప్రార్థన చేయటం మొదలుపెట్టారు. ఆ

రాత్రి బలమైన ఆత్మ జాన్‌ను ఆవరించినందున కన్నీటితో తన పాపాలు ఒప్పుకొని ప్రార్థన చేయుచు పశ్చాత్తాప పడుచుండెను. రాత్రంతయు నిద్రపట్టలేదు.ఆ సమయంలో ఆయనకొక దర్శనం కలిగెను. తెల్లని వస్త్రములు ధరించిన ఒక పెద్ద సమూహాములోనికి తనను తీసుకొనివెళ్తున్నట్లును, తన మురికి వస్త్రములు తీసివేసి, ప్రకాశవంతమైన తెల్లని అంగీ ఆయనకు ధరింపజేసినట్లును చూచెను. నూనెతో ఆయనను అభిషేకించి " నేటినుండి నిన్ను శిష్యునిగా చేయు చున్నానని" ఒక స్వరము పలుకుట వినెను. తెల్లవారిన తరువాత ఈ దర్శనం నిజమేనా, నాతో మాట్లాడు ప్రభువా అనుకుం టుండగా 'నీవు లేచి బైబిలులో మార్కు సువార్త 2వ అధ్యాయం 5వ వచనం చదువుము' అని ఒక స్వరము వినిపించగా, ఆయన కళ్ళవెంట పొరల వంటివి రాలిపోగా జాన్ బైబిలు చదువసాగెను.

"కుమారుడా నీ పాపములు క్షమించబడియున్నవి". అది చదవగానే జాన్ గారికి ఎక్కడలేని ఆనందం, సంతోషం కలిగి పదహారు దినములు ఎడతెగక ప్రార్థించెను. పెనుమూడిలో ప్రతి సంవత్సరము కలరా వ్యాది వచ్చుచుండేది. జాన్ మారు మనస్సు పొందిన తరువాత ఆ వ్యాధి మటుమాయమైనది. దయ్యములను వెళ్లగొట్టే శక్తి, రోగములపై అధికారము, చనిపోయిన వారిని సహితము లేపగలిగిన శక్తి ఆయనకు దేవుడిచ్చెను. ఆయన పెనుమూడిలో బయలుదేరగానే దయ్యాలు అయ్యో ! జాన్‌గారు వస్తున్నారు అని కేకలు వేసి పారిపోయేవి. "నాతో నీకేమి అని ఆత్మలు మనష్యులను విడిచిపెట్టెవి". మార్కు 5:7 చక్కగా వాక్యమును బోధించెడి వారు. అది మొదలుకొని జాన్ తన అల్లుడు ప్రసాదరావు, కుమార్తె లూదియమ్మల మారుమానస్సు కొరకు నిత్యం ప్రార్థించుచుండేడి వారు. ప్రసాదరావుకు దేవునియందు ఏ మాత్రం నమ్మకంలేదు. దేవుడు ఎక్కడ ఉన్నాడు చూపించండి అని పరిహసించేవాడు.

ఒకరోజు సాయంత్రం ప్రసాదరావుకు ఏ వస్తువు పట్టుకున్నా ఒక స్వరము వినబడుచుండెను. "ఈ రాత్రి చనిపోతే నీవు ఎక్కడికి వెళ్తావ్?" అనే స్వరము ప్రసాదరావు చెవులలో మారుమ్రెగుచుండెను. "నేను ఘోరమైన పాపినని, చనిపోతే పరలోకం వెళ్లను, నరకమే నా గతి" అని ప్రసాదరావు కన్నీటితో తన పాపములను ఒక్కొక్కటిగా ఒప్పుకొనుచుండెను. అర్థరాత్రివేళ ఉప్పాడిలో బడియింట్లో ప్రార్థించుచుండగా, ఆ బడి యిల్లంతా ప్రకాశమాన వెలుగు వ్యాపించెను. ఆ వెలుగులో నుండి " నా కుమారుడా, నీ పాపములు క్షమించబడినవి. నీ మలిన వస్త్రము తీసివేసి నీకు మహిమ వస్త్రము ఇస్తున్నాను" అని ప్రభువు స్వరముతో ప్రసాదరావుతో మాట్లాడినారు.

అది 1944 సం॥ ఏప్రిల్ 5వ తేదీ రాత్రి మరువని రాత్రి. ప్రసాదరావు జీవితమును మలిచిన రాత్రి. అప్పటి నుండి పాపం మీద, లోకం మీద, సాతాను మీద, జయం కలిగింది. దేని మీద మనస్సు లేదు. దివారాత్రులు ప్రార్థన చేసేవారు. మారుమనస్సు పొందిన ఒక్కనెల దినములలో ప్రసాదరావు సువార్తను ప్రకటించుట ద్వారా 40 మంది మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందిరి. "వాక్యము వినినవారిలో అనేకులు నమ్మిరి" అపొ. 4:4. ప్రసాదరావు నూనె రాసి ప్రార్థిస్తుండగా అనేక మంది రోగులు స్వస్థపర్చబడు చుండిరి. దయ్యములు యేసు నామములో వదలి పోవు చుండెను. ప్రభువు ప్రసాదరావుకు స్వస్థతా వరమును అనుగ్రహించి బలముగా వాడుకొనిరి.

ప్రసాదరావు రక్షణ పొందిన వెంటనే అన్యజనులైన తన కుటుంబస్తుల యెడల భారము కలిగి వారి రక్షణ కొరకు ప్రార్థింప మొదలుపెట్టెను. తన వారిని తన యింటికి ఆహ్వానించి సాక్ష్యమిచ్చుచుండెను. ఒక దినము తన తమ్ముడు రామస్వామిని ఉప్పాడి ఆహ్వానించెను. తన అన్న యింటికి వచ్చి కూర్చొని పెద్దపెద్దగా నవ్వడం మొదలు పెట్టారు. పరిశుద్ధాత్మతో నింపబడిన అది అపవిత్రాత్మ అని గ్రహించి యేసు నామములో గద్దించగా దాని పేరు అచ్చిమ్మ అని చెప్పి పారిపోయింది. ఆయనకు సువార్త బోధించగా రామస్వామికి యేసుప్రభువు నందు విశ్వాసము కలిగినది. ఆదివారము చర్చికి వెళ్ళుట మొదలు పెట్టెను. ఈ రోజు చనిపోతే ఎక్కడికి వెళ్తావు అని తన సహోదరుడు ప్రసాదరావు హెచ్చరించిన మాటలే రామస్వామికి పదే పదే వస్తూండగా మోకరించి, తన పాపముల విషయమై పశ్చాతాపపడి ప్రార్థించుచుండగా లూకా 19.10 అని స్వరం ద్వారా ప్రభువు మాట్లాడి నెమ్మదిని, శాంతిని అనుగ్రహించిరి. ప్రసాదరావుకు విషయం తెలుపగా యింకా కొంత వాక్యం చెప్పి, బలపరచిరి. తరువాత రామస్వామి బాప్తిస్మము పొంది వసంతరావుగా మారిరి. ఆయన ప్రవచన వరాన్ని ప్రభువు దగ్గర పొందుకొనిరి. ప్రభువు సేవలో కొనసాగుచు 2006 డిసెంబరు 31 తేదీన ప్రభువు పిలుపునందు కొనిరి.

# సువార్తలలోని యేసు కథ



బాప్తిస్మము ఇచ్చే యోహానును యెరూషలేము నుండి వచ్చిన యాజకులు లేవీయులు నీవెవరవు అని అడిగినప్పుడు ప్రవక్తయైన యెషయా చెప్పినట్లు

ప్రభువు త్రోవ సరాళము చేయుడి అని అరణ్యములో ఎలుగెత్తి చెప్పు ఒక శబ్దమును అని చెప్పాడు.

ఆయన యేసును గురించి ప్రజలను వారి హృదయాలను సిద్ధపరచుటకు ఈ లోకమునకు పంపబడ్డాడు. అంతేకాక యేసు శిష్యులను కూడా ముందస్తుగా సిద్ధపరిచాడు. యేసును వెంబడిస్తున్న అపొస్తులులలో ఎక్కువమంది మొదట బాప్తిస్మము ఇచ్చే యోహాను శిష్యులుగా ఉన్నందువల్ల యోహాను గురించి బాగా ఎరిగినవారై వున్నారు.

నాటి పరిసయ్యులు, శాస్త్రులు సమాజ మందిరములలోను, వీధుల మూలలలోను నిలిచి ప్రార్ధన చేసేవారు కాని యోహాను వ్యక్తిగత ప్రార్ధనలో గడుపుతూ తన శిష్యులకు కూడ దేవుని ప్రార్ధించటం నేర్పించాడు.

యోహాను చేసే ప్రార్ధనకు యేసుప్రభువు చేసే ప్రార్ధనకు వ్యత్యాసము గమనించారు శిష్యులు. ప్రతిరోజూ ఆయన పెందలకడనే లేచి యింకను చాలా చీకటియుండగానే బయలుదేరి అరణ్య ప్రదేశమునకు వెళ్ళి అక్కడ ప్రార్ధన చేస్తుండేవాడు. ఆ దినములయందు ఆయన ప్రార్ధన చేయుటకు కొండకు వెళ్ళి దేవుని ప్రార్ధించుటకు రాత్రంతా గడిపేవాడు. ఆయన ప్రార్ధన చేసే పద్ధతి కూడ శిష్యులు గమనించేవారు.

శరీరధారియైనయున్న దినములలో మహారోదనతోను, కన్నీళ్ళతోను తన్ను మరణము నుండి తప్పించగల వానికి ప్రార్ధనలను యాచనలను సమర్పించి భయభక్తులు కలిగి యుండెను. పరిసయ్యుల నీతిని ఆయన కొట్టివేయలేదు. వారి నీతికంటే మీ నీతి ఎక్కువగా వుండాలన్నాడు. వారు విస్తరించి మాట్లాడుతారు. దేవుని వాగ్ధానాలను దేవునికే గుర్తు చేస్తుంటారు. ఇతరుల కంటే తాము ఎక్కువ నీతిగలవారమని చెప్తుంటారు. ప్రార్ధన చేసేటప్పుడు వినే వారికి కవిత్వము వలెనో, చక్కని పాటవలెనో పదజాలము కూర్చుటకు ఎక్కువ కష్టపడుతుంటారు. తాము చేసే ప్రార్ధనను వినే వారికి మాదిరికరముగా వుండాలని కోరుకుంటారు.

అయితే యేసు ప్రార్ధన హృదయానికి సంబంధించిన భాషతో చేసేవాడు. లోకములో శిష్యులు చూస్తున్న, వింటున్న ప్రార్ధనలకు యేసు చేసే ప్రార్ధనకు వ్యత్యాసము గమనించారు. యోహాను తన శిష్యులకు ఎలాంటి ప్రార్ధన నేర్పించాడో తెలియదుగాని యోహాను శిష్యులకు నేర్పించిన ప్రార్ధనకంటే శ్రేష్టమైనది యేసు ప్రార్ధన అని శిష్యులు గమనించారు.

ఆయన ఒకచోట ప్రార్ధన చేయుచుండెను. ప్రార్ధన చాలించిన తరువాత ఆయన శిష్యులు ప్రార్ధన విషయం ఆయనను అడగాలనుకున్నారు. చాలసేపు తర్జన భర్జన అయిన తర్వాత పేతురును ముందుకు పంపించారు. పేతురు ఆయన వద్దకు వచ్చి ఆయన ముందు నిలబడ్డాడు. ప్రభువు తలెత్తి పేతురును చూశాడు. 'ప్రభువా! యోహాను తన శిష్యులకు నేర్పినట్లుగా మాకును ప్రార్ధనచేయ నేర్పించుము' అని అడిగాడు. ఆయన అందరివైపు కూర్చోమన్నట్లుగా చూసి 'మీరు ప్రార్ధన చేయునప్పుడు – పరలోకమందున్న మా తండ్రీ' అని ప్రారంభించటంలో దేవుని విషయంలో యూదుల సంకుచిత భావము చూపి, సార్వత్రిక సంఘస్థాపనలో దేవుడు 'మా తండ్రీ' అని చెప్పాడు. దేవుని భయంకరునిగా కాక తండ్రివలె ప్రేమగలవానిగా చూపించాడు. మన తండ్రి అయినను 'ఆయన నామము పరిశద్ధ పరచబడునుగాక, నీ రాజ్యము వచ్చుగాక' అనగా నీ నామము పరిశద్ధపరచబడి రాజ్యము పరము నుండి భూమి వరకు ఒకటిగా వుండు నిమిత్తము రావాలి. రాజ్యముతోపాటు ఆయన చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందు నెరవేరునుగాక' అంటూ మొదట ఆయన రాజ్యమును నీతిని మానవులు తమ ప్రార్ధనలో వెదకాలి.

జీవితం చాల చిన్నదయినా అది చాల సంవత్సరాలు గడవాలి. కాబట్టి రాబోయే రోజులన్నిటిని దేవునికి వదలి, ఈ రోజున, ప్రార్ధన చేస్తున్న రోజున కావలసిన ఆహారం అనుగ్రహించుమని, రేపు మరలా నీ చేతులలో నుండి ఆహారం

(...మిగతా 30వ పేజీలో)

# ప్రయాణంలో మజిలీ

కడప ఆర్.టి.సి. రీజినల్ మేనేజర్ సాల్మన్‌రాజుగారి కోరిక, వారి సతీమణి నలందగారి ఆర్థిక సహాయంతో కేరళలోని మురంగనూరు చాలకుడిలోని డివైన్ సెంటర్‌కు 2008 ఫిబ్రవరి నెల 15న చేరుకున్నాము. అక్కడ మూడు రోజులు వున్నాము. రోమన్ కాథలిక్ వారి ఆరాధన అంతా హల్లెలూయ, స్తోత్రగీతాలతోనే గడిచింది.

మలయటూరులో సెయింట్ థామస్ మౌంట్ చూసి 17న ఎర్నాకుళంలో వాస్కోడిగామా చర్చి చూసి పగలు రెండు గంటలకు స్లీపర్‌క్లాసులో రిజర్వేషన్‌తో ఎక్కాము. రైలు బయలుదేరిన తర్వాత ఐదు నిమిషాలకు ఒక పెద్దాయన నన్ను చూసి ఏదో కోపంగా అని హడావిడిగా ప్రక్కబ్లాకులో కూర్చున్నాడు. నేను ఒక కిటికీ దగ్గర కూర్చుని సూట్‌కేస్ ఒళ్ళో పెట్టుకుని వ్రాస్తున్నాను. గంట తర్వాత ఆయన గబగబ నా ఎదురు సీట్లో కూర్చుని నా రెండు చేతులు పట్టుకొని 'నన్ను క్షమించండి' అన్నాడు ఇంగ్లీషులో. నేను ఆశ్చర్యపోతూ 'ఎందుకు?' అన్నాను. 'ఇందాక నేను ట్రైన్‌లో ప్రవేశించి మిమ్మల్ని అవమానకరంగా మాట్లాడి వెళ్ళాను' అన్నాడు. 'మీరేమి మాట్లాడారో నాకర్థం కాలేదుగా' అన్నాను. 'కాని దేవునికి అర్థం అయింది కదండి' అని 'దేవుడు నా కొరకు స్థలము ఏర్పరిచాడు. మీరు మీ ఎదురు సీటు మీద మీ సామాను పెట్టకపోతే నేను మీ ఎదురుగా కూర్చుని వుండేవాడిని. కాని నేను ఎక్కడ కూర్చున్నానో అక్కడ నా ఎదురుగా ఇద్దరు స్త్రీలు ఉన్నారు. వారిలో ఒకరు కేన్సరు వ్యాధితో మరణించే స్థితిలో వున్నారు. నేను వారికి రక్షణ వాక్యము చెప్పి స్వస్థత కొరకు ప్రార్థించాను. ప్రభువు ఆమెను స్వస్థపరిచాడు. దేవుడు మన జీవితాలను నడిపిస్తుంటే మనం ఇతరుల వలన ఇబ్బంది పడుతున్నాము అనుకొని దేవునికి ఇష్టంలేని మాటలు మాట్లాడుతుంటాము. నన్ను క్షమించండి' అన్నాడు. 'నేను క్రైస్తవుడనని మీరు ఇలా మాట్లాడుతున్నారా?' అన్నాను. 'లేదు, లేదు, క్రైస్తవుడైనా మరెవరైనా దేవుడు అందర్నీ ప్రేమిస్తాడు. మనం ఇతరుల మనసు నొప్పించ కూడదు' అన్నాడు. తర్వాత ఇద్దరం చాలాసేపు మాట్లాడుకున్నాము. ఆయన అడ్రసు తీసుకున్నాను. ఆయన పేరు సదాశివన్.

మేము ఒంగోలు వచ్చిన తర్వాత 'హన్నాకృప' పత్రికలో ఈ విషయం ప్రచురించాను. కేరళలో హన్నాకృప తెలుగులో ఎవరూ చదవలేరు. అయినా అప్పటి నుండి ఇప్పటి వరకు హన్నాకృప సదాశివన్‌గారికి పంపిస్తున్నాను.

**"నీ ఆహారము నీళ్ళ మీద వేయుము. చాలా దినములైన తరువాత అది నీకు కనబడును"** అని ప్రసంగి 11:1 అను వాక్యాన్ని నమ్మాను

సెప్టెంబరు నెలలో త్రివేండ్రం నుండి **ఉమాకుమారి** అనే సహోదరి వద్ద నుండి ఫోన్ వచ్చింది. 'మేము తూర్పు గోదావరికి చెందినవారము. 20 సంవత్సరాల క్రితం యేసు ప్రభువును నమ్ముకొనిన కమ్మవారము. నా ఇద్దరు పిల్లలు భర్త అందరం ప్రభువునందు విశ్వసించియున్నాము. భర్త పేరు లక్ష్మణరావు. త్రివేండ్రంలో ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్‌లో సైంటిస్ట్‌గా పని చేస్తున్నారు. ఉదోగరీత్యా జపాన్‌లో ఒక సంవత్సరం ఉన్నారు. అమ్మాయి స్వాతి, బి.టెక్, అబ్బాయి చైతన్య ఇంటర్ చదువుతున్నారు' అని చెప్పారు.

సదాశివంగారికి నేను పంపిస్తున్న హన్నాకృపను తెలుగువారైన వేరొక కుటుంబం చదువుతున్నారు. హన్నాకృప చివరిపేజీలో నా పేరు, సెల్ నెంబర్ పెద్ద అక్షరాలతో ప్రింటు అయినందున ఉమాకుమారిగారు నాకు ఫోను చేసి హన్నాకృప వారి ఆత్మీయ జీవితాలలో ఎంతో మార్పు తెచ్చిందని చెప్పింది. వారి సహోదరి తూర్పు గోదావరి జిల్లా వెదుల్లపల్లిలో నివసిస్తున్నారని, వారికి కూడా పత్రిక పంపించమని కోరారు. వారు అక్కడ సదాశివంగారి చర్చిలో ఇంగ్లీషు ఆరాధనకు వెళ్తున్నారని చెప్పారు. తెలుగు పత్రికలుకాని, సి.డి.లుకాని, తెలుగు బైబిలుకాని దొరకవు, మీరు పంపించండి అని అడిగారు. మా ఆన్‌లైన్ అకౌంట్‌కి 2000/- పంపిస్తామని చెప్పారు. కాని 3000/- పంపించారు. వారు కోరినవన్నీ పంపించాము. నీళ్ళ మీద వేసిన ఆహారం మరలా

కనిపించింది. ఎక్కడ కేరళ త్రివేంద్రం, ఎక్కడ ఆంధ్ర ఒంగోలు. సంధానకర్త ప్రభువే కదా!

హన్నాకృప పాఠకులలో ఎవరైనా ప్రభువు సన్నిధి చేరినా, వారి జ్ఞాపకార్థం పత్రిక పంపిస్తూనే వున్నాము. గత పది సంవత్సరాలుగా ఒక్కసారి కూడా చందా కట్టని వారి పేర్లు కూడా మెయిలింగ్ అడ్రసుల నుండి తొలగించ లేదు. కాని ఏ పత్రికయినా మాకు తిరిగివస్తే అప్పుడు మాత్రమే ఆ పేరును తొలగిస్తాము.

ఈ పత్రిక మాకు జీవసాధనము కొరకుగాని, ఏ సంస్థ పేరుకోసంగాని ప్రచురించటంలేదు. ప్రభువు మాకు ఇచ్చిన పని మాత్రమే అని భావిస్తున్నాము. పత్రిక **ఆయనది**, మేము పనివారము మాత్రమే. ఇంతవరకు ఒక్క నెల అయినా పత్రిక ఆగలేదు. ప్రతినెల పదివేల రూపాయలు ఖర్చుతో పత్రిక తయారవుతుంది. ఏ నెలలో ఎవరెవరి ద్వారా ప్రభువు ఎంత పంపించాలో ప్రభువే నిర్ణయిస్తాడు. ఇంతవరకు పత్రిక కొరకు కాని, పనివారమైన మా పోషణ కొరకు కాని ఒక్క రూపాయి కూడా అప్పు చేయలేదు, చేయము. పత్రిక యజమానియైన ప్రభువు నమ్మదగిన వాడు.

త్రివేంద్రంలోని ఉమాకుమారిగారి సాక్ష్యముతో ఈ పత్రిక సేవలో మేము విశ్వాసంలో మరొకమెట్టు పైకి వెళ్ళాము. ప్రభువు నామమునకు స్తుతి, మహిమ, ప్రభావ ములు కలుగునుగాక!

---

(28వ పేజీ తరువాయి...)

తీసికుంటాము. రేపటిని గురించి చింతింపకుడి అని చెప్పిన ప్రభువు రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును అన్నాడు గనుక, మాకు కావలసిన అనుదినాహారము దినదినము మాకు దయచేయుము అని మన శరీరావసరతల గురించి చెప్పాడు.

ఇప్పుడు మానవ జీవితం నెమ్మదిగా సాగాలంటే మనిషి మరో మనిషితో కలిగివున్న సంబంధం సమాధానమై యుండాలి. అది నెరవేరాలంటే ముందు క్షమించటం నేర్చుకోవాలి. ఇతరులను క్షమించటంలోనే మనిషి సంతోషం ఆధారపడియుంటుంది. మనల్ని నిరతం గమనించే దేవుడు మనం ఇతరుల తప్పులు క్షమించే రీతిలోనే మన తప్పులు క్షమిస్తాడు.

అందుకే 'మా ఋణస్తులను మేము క్షమించియున్న ప్రకారం మా ఋణములను క్షమించుము' అని చెప్పి ఆ ప్రార్థన వివరణ కూడ – మీరు మనుష్యుల అపరాధములను క్షమించక పోయిన యెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమించడు' అని చెప్పాడు.

దేవుడు ఏ మనిషిని పాపమునకు శోధించడు. కాని మానవ శరీరము నిత్యము శోధనకు గురి అవుతున్నది. మనం మన బలహీతలను ఎరిగియున్నాము గనుక మనం శోధన తప్పించుకోవడానికి ఆయన సహాయం అర్థిస్తూ 'మమ్ములను శోధనలోనికి తేక కీడు నుండి తప్పించుము' అని ముగింపులో మనం దేవునికి ఎందుకు ప్రార్థిస్తున్నామో చెప్తూ 'అయ్యా, రాజ్యము బలము, శక్తి నీదే గదా! ఆమెన్' అని ముగించమన్నాడు. అయితే ఈ ప్రార్థన అయినా, ఏ ప్రార్థన అయినా పెదాలతో ఉచ్చరించేది హృదయములో పాపమును లక్ష్యము చేసేది అంగీకరించబడదు.



# North East West South వార్తలు

## మత పెద్దలతో జాతీయ సలహామండలి ఏర్పాటు : వై.యస్. సూచన

దేశంలో మత ఘర్షణలు, విద్వేషాలు ప్రబలిపోకుండా నిరోధించడానికి సమగ్రమైన వ్యూహం వుండాలని, ప్రధానంగా, అన్ని మతాలకు చెందిన ప్రముఖులతో జాతీయస్థాయిలో ఒక సలహామండలి ఏర్పాటు చేయడం సముచితమని ఢిల్లీలో జరిగిన జాతీయ సమగ్రతా మండలి 14వ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ వై.యస్.రాజశేఖర్‌రెడ్డి సూచించారు. దేశ ప్రజలలో భారతీయతాభావం పెంపొందించడానికి ముమ్మర ప్రచారం జరగాలని కూడా ఆయన కోరారు. మత తత్వాన్ని రాష్ట్రాలకు సంబంధించిన శాంతిభద్రతల సమస్యగా చూడరాదని అన్నిస్థాయిలలో, అందరి సహకారంతో ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు. మత ఘర్షణలు అన్ని విధాల నష్టాన్ని కలిగిస్తాయని, అభివృద్ధిపథంలో పయనిస్తున్న మనదేశం ఈ ఘర్షణ వాతావరణాన్ని ఏ మాత్రం భరించలేదని ఆయన చెప్పారు. మతపరమైన ఘటనలకు సంబంధించిన వార్తలు ప్రచురించడంలో మీడియా సంయమనం పాటించాలని అవాంఛనీయ సంఘటనలను పదే పదే ప్రచారం చేయడంవల్ల, ఇతర చోట్ల ఘర్షణలు తలెత్తే ప్రమాదం వుంటుందని ఆయన అన్నారు.

## భజరంగ్‌దళ్‌ను వెంటనే నిషేదించాలి : లాలూ

కర్నాటక, ఒరిస్సాలలో క్రైస్తవులపై దాడులు పెచ్చరిల్లాయని, ఇది చాలా ప్రమాదకరమని రైల్వేమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ జాతీయ సమగ్రతా మండలి సమావేశంలో హెచ్చరించారు. దాడులకు కారణమైన భజరంగ్‌దళ్, వి.హెచ్.పిలను వెంటనే నిషేదించాలని ఆయన డిమాండ్ చేశారు. సిమిని నిషేదించిన ప్రభుత్వం సంఘ్‌పరివార్ సంస్థల నిషేధానికి ఎందుకు వెనుకాడుతోందని ఆయన నిలదీశారు.

**నిషేధిస్తే సహించరట :** వివిధ రాష్ట్రాలలో క్రైస్తవులపై దాడులకు కారమైన భజరంగ్‌దళ్‌ను నిషేదించాలని అనేక పార్టీలు కోరుతున్నవి. తమ సంస్థను నిషేదిస్తే కేంద్ర ప్రభుత్వం చిక్కుల్లో పడుతుందని, పరిణామాలు తీవ్రంగా వుంటాయని ఆ సంస్థ జాతీయ కన్వీనర్ ప్రకాష్‌శర్మ ఢిల్లీలో ఒక ప్రకటనలో బెదిరించారు. 'మా సంస్థ సభ్యులు నిషేధాన్ని వ్యతిరేకిస్తారు. ప్రజల ముందుకు వెళతారు. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయి. నిషేధం విధిస్తే ప్రభుత్వం చాలా నష్టపోతుంది' అని అన్నారు. ఒరిస్సాలో జరిగిన దాడులతో భజరంగ్‌దళ్‌కు సంబంధం లేదన్నారు.

## కోయంబత్తూరు జిల్లాలో చర్చీలపై దాడులు

తమిళనాడులోని కోయంబత్తూరులో అక్టోబరు తొమ్మిదవ తేదీన ఒక చర్చీపై దాడి జరిగింది. బాలయేసు విగ్రహం ధ్వంసం చేయబడింది. కోయంబత్తూరు ప్రాంతంలో రెండుచోట్ల చర్చీలపై దాడులు జరిగిన సందర్భంగా హిందు మున్నాని సంస్థ కార్యకర్తలు నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నగరంలో క్రైస్తవులు నిరసల ప్రదర్శన జరిపారు.

## క్రైస్తవులపై కర్నాటక సి.ఎం. అభాండాలు

కర్నాటకలో మత సామరస్యానికి విఘాతం కలగడానికి క్రైస్తవ సంస్థలే కారణమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యద్యూరప్ప ఆరోపించారు. ఈ సంస్థల కార్యకలాపాలవల్లనే సామాజిక ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయని అన్నారు. తమ రాష్ట్రంలో మతసామరస్యం కలదని అయితే 'న్యూలైఫ్' వంటి కొన్ని క్రైస్తవ సంస్థలు హిందూ దేవుళ్ళను కించపరుస్తూ 'సత్యదర్శిని' వంటి పుస్తకాలు ప్రచురించి పంచిపెడుతున్న కారణంగా హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని యద్యూరప్ప ఆరోపించారు.